# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

సంప్రదించండి

తెలంగాణ
8099779988

ఆంధ్రప్రదేశ్
9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 సంచిక : 228 సోమవారం 26 ఫిబ్రవరి 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri




# 500లకే గ్యాస్ సిలిండర్



- నిధులు విడుదల చేసిన ప్రభుత్వం..
- మరో రెండు గ్యారంటీల అమలుకు సిద్ధమైన సర్కార్..
- అందుకు అవసరమైన నిధులను కూడా రిలీజ్
- మహాలక్ష్మిలో భాగంగా.. 500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకంలో భాగంగా.. 200 యూనిట్లలోపు వాడే వారికి ఉచిత కరెంట్ పథకాలను ప్రారంభించేందుకు సిద్ధమవుతున్న రేవంత్ ప్రభుత్వం

*తెలంగాణ ప్రజలకు గుడ్ న్యూస్.. ఇకపై రూ.500లకే గ్యాస్ సిలిండర్.. నిధులు విడుదల చేసిన ప్రభుత్వం.. తెలంగాణలో మరో రెండు గ్యారంటీల అమలుకు సిద్ధమైన సర్కార్.. అందుకు అవసరమైన నిధులను కూడా రిలీజ్ చేస్తోంది. మహాలక్ష్మిలో భాగంగా.. 500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకంలో భాగంగా.. 200 యూనిట్లలోపు వాడే వారికి ఉచిత కరెంట్ పథకాలను ప్రారంభించేందుకు రేవంత్ నేతృత్వంలోని ప్రభుత్వం సిద్ధమవుతుతోంది. చేవెళ్ల వేదికగా.. భారీ బహిరంగ సభ నిర్వహించి, ప్రియాంక గాంధీని పిలిచి.. ఈ రెండు గ్యారంటీలకు శ్రీకారం చుట్టబోతోంది తెలంగాణ సర్కార్. తెల్లరేషన్ కార్డు ఉన్నవారందరికీ.. ఈ రెండు పథకాలు వర్తిస్తాయని ప్రభుత్వం పేర్కొంది.*

-3లో



## విచారణకు హాజరుకాలేను.. సీబీఐకి కవిత లేఖ

- సీఆర్‌పీసీ సెక్షన్ 41ఏ కింద జారీ చేసిన నోటీసులను రద్దు చేయాలని
- ముందే నిర్ణయించిన కార్యక్రమాల దృష్ట్యా విచారణకు రాలేనని స్పష్టం
- సీబీఐ విచారణకు వర్చువల్‌గా అందుబాటులో ఉంటా
- సీఆర్‌పీసీ సెక్షన్ 41ఏ కింద నోటీసులు ఇవ్వడం సరికాదు

## న్యూయార్క్ నగరంలా భాగ్యనగరం

- సీఎం రేవంత్ కీలక ఆదేశాలు..
- జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో జరిగిన పలు అవకతవకలపై ఆగ్రహం
- హైదరాబాద్‌లో విలువైన ప్రభుత్వ ఆస్తుల జాబితాను ప్రభుత్వానికి అప్పజెప్పాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు..
- మెట్రో కొత్త మార్గాలకు త్వరలో శంకుస్థాపనకు రెడీ చేయాలంటూ ఆదేశాలు



హైదరాబాద్

జీహెచ్ఎంసీ, మున్సిపల్‌శాఖ పై సీఎం రేవంత్ సమీక్ష చేశారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో జరిగిన పలు అవకతవకలపై ఆగ్రహం వ్యక్తంచేశారు సీఎం. వెంటనే చర్యలు తీసుకోవాలంటూ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో విలువైన ప్రభుత్వ ఆస్తుల జాబితాను ప్రభుత్వానికి అప్పజెప్పాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. జీహెచ్ఎంసీ, మున్సిపల్‌శాఖ పై సీఎం రేవంత్ సమీక్ష చేశారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో జరిగిన పలు అవకతవకలపై ఆగ్రహం వ్యక్తంచేశారు -మిగతా3లో




## మా కారు సర్వీసుకు మాత్రమే వెళ్లింది

- కాంగ్రెస్ పథకాలు ఎగ్గొట్టే కార్యక్రమాలు మొదలుపెట్టింది
- గ్రామాల్లో కేసీఆర్‌పై ప్రేమ ఉన్నవారు లక్షల మంది ఉన్నారు
- పదవులు రాలేదని నేతలకు ఉండొచ్చేమో గానీ.. కార్యకర్తలకు లేదు

నాగర్‌కర్నూల్/హైదరాబాద్

తమ కారు సర్వీసుకు మాత్రమే వెళ్లిందని, మళ్లీ తిరిగి వస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. అచ్చంపేటలో ఆదివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ ఎంపీ నియోజకవర్గ సన్నాహక భేటీలో పాల్గొన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పథకాలు ఎగ్గొట్టే కార్యక్రమాలు మొదలుపెట్టిందని విమర్శించారు. గ్రామాల్లో కేసీఆర్‌పై ప్రేమ ఉన్నవారు లక్షల మంది ఉన్నారన్నారు. పదవులు రాలేదని నేతలకు ఉండొచ్చేమో గానీ.. కార్యకర్తలకు లేదని తెలిపారు. కార్యకర్తలను నేతలు ఏడాదిపాటు కాపాడుకుంటే.. మిగతా నాలుగేళ్లు కార్యకర్తలే నేతలను కాపాడతారని కేటీఆర్ తెలిపారు. పాలమూరు పథకానికి జాతీయ హోదా ఇస్తామని ప్రధాని మోదీ నమ్మబలికారని, అయితే పదేళ్లయినా హోదా ఇవ్వలేదన్నారు. కర్ణాటకలోని అప్పర్‌భద్ర ప్రాజెక్ట్‌కు మాత్రం జాతీయ హోదా ఇచ్చారని గుర్తు చేశారు. కృష్ణానదిపై ప్రాజెక్టులను కాంగ్రెస్.. %ఖ=వీడీ%కి అప్పగించిందన్నారు. ఈ ప్రాజెక్ట్‌లను కాంగ్రెస్ నేతలు.. ఢిల్లీ చేతిలో పెట్టారని తెలిపారు. ఎక్కడ కోల్పోతే అక్కడే -మిగతా3లో

## గెలుపు గుర్రాలకే సీట్లు



**మహబూబ్‌నగర్ స్థానం నుంచి డీకే అరుణ్, జితేందర్ రెడ్డి ఇద్దరూ పోటీ చేయడానికి ఆసక్తి**

**మిగతా 13 స్థానాల్లో ఒక్కో స్థానానికి ముగ్గురు నుంచి ఐదుగురు వరకు ఆశావహుల**

హైదరాబాద్

మిగతా 13 స్థానాల్లో ఒక్కో స్థానానికి ముగ్గురు నుంచి ఐదుగురు వరకు ఆశావహులున్నారు. మహబూబ్‌నగర్ స్థానం నుంచి డీకే అరుణ్, జితేందర్ రెడ్డి ఇద్దరూ పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ఇద్దరిలో ఒకరి పేరును నాయకత్వం ఖరారు చేసే అవకాశం ఉంది. మల్కాజిగిరి, జహీరాబాద్ నియోజకవర్గాలకు ఎక్కువ మంది పోటీపడుతున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో మెజారిటీ సీట్లను కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో బీజేపీ జాతీయ నాయకత్వం కసరత్తు చేస్తోంది. ఢిల్లీ బీజేపీ కేంద్ర కార్యాలయంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమక్షంలో తెలంగాణ కోర్ కమిటీ సమావేశం జరిగింది. భేటీలో తెలంగాణ ఇంఛార్జిలు తరుణ్ చుగ్, చంద్రశేఖర్, సునీల్ బన్సల్, బీజేపీ సంస్థాగత వ్యవహారాల -మిగతా3లో

# ‘బీజేపీకి ఒమర్ అబ్దుల్లా సవాల్.. ఎన్నికలు నిర్వహించండి’

**ముంబై:** జమ్మూ కశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా బీజేపీపై మండిపడ్డారు. బీజేపీ జమ్ము కశ్మీర్‌లో అభివృద్ధి, శాంతి స్థాపనకు కృషి చేశామని చెప్పుకోవటాన్ని తప్పుపట్టారు. ముంబైలో ‘ఐడియాస్ ఆఫ్ ఇండియా’ సమ్మిట్‌లో ఒమర్ అబ్దుల్లా పాల్గొని మట్లాడారు. కేంద్ర ఎన్నికల సంఘంతో కాకుండా సుప్రీం కోర్టుతో జమ్ము కశ్మీర్ ఎన్నికల నిర్వహిస్తామని చెప్పించటం బీజేపీకి సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. తమ పార్టీ జమ్ము కశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్.. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ‘2019 తర్వాత ఐదేళ్లు గడుస్తోంది. ఇప్పటికీ జమ్ము కశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించకపోవటం సిగ్గుచేటు. 2024లో జమ్ము కశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించాలి. మేము బీజేపీతో పోరాడుతాం. జమ్ము కశ్మీర్ ప్రజలు హక్కులు, భూములు, 2019లో దెబ్బతిన్న కశ్మీర్‌ను మరల యథాస్థానానికి తీసుకురావటానికి పోరాడుతాం’ అని అన్నారు. ‘ఈ ప్రభుత్వం సామాన్య ప్రజలకు చేరువలో లేదు. మేము 2014 నుంచి ఎ?న్నికలు చూడలేదు. 2019 తర్వాత కశ్మీర్ ప్రజల్లో శాంతి స్థాపన జరిగే మరి ఎందుకు ఎన్నికలు నిర్వహించరు?. 2024లో ఎన్నికలు నిర్వహించాలని సవాల్ చేస్తున్నా’ అని ఒమర్ అబ్దుల్లా మండిపడ్డారు. ఇక.. ఇప్పటికే ఇండియా కూటమిలో



పొత్తులేకుండా తమ జమ్ము కశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ లోక్‌సభ ఎన్నికలో ఒంటరిగా పోటీ చేస్తుందని ఫరూక్ అబ్దుల్లా ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో కాంగ్రెస్ సీట్ల కేటాయింపుల విషయంలో 3-3 ఫార్ములతో నేషనల్ కాన్ఫరెన్స్‌తో ఒప్పించేందుకు కసరత్తు చేస్తోంది.

# సందేశ్‌ఖాలీ ఆందోళనలు.. నిజనిర్ధారణ కమిటీ సభ్యుల అరెస్ట్

**కోల్‌కతా:** సందేశ్‌ఖాలీలో మహిళలపై టీఎంసీ నేతల ఆగడాల్లో నిజాలు నిగ్గు తేల్చడానికి వెళ్లిన నిజ నిర్ధారణ బృంద సభ్యులను పశ్చిమ బెంగాల్ పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. ఈ బృందంలో తెలుగు వ్యక్తి, పాట్నా హైకోర్టు మాజీ సీజే జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి, మాజీ ఐపీఎస్ అధికారి రాజ్‌పాల్‌సింగ్, నేషనల్ ఉమెన్ కమిషన్ మాజీ సభ్యురాలు చారు వలి కన్నా, న్యాయవాది భావ్‌నా బజాజ్ ఉన్నారు. సందేశ్‌ఖాలీకి వెళ్లకుండా పోలీసులు అరెస్టు చేసినందుకుగాను నిజనిర్ధారణ కమిటీ సభ్యులంతా ధర్నాకు దిగారు. అయితే వీరిని శాంతికి విఘాతం కలిగిస్తున్నారన్న కారణంతో ముందస్తు అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ‘మేం సందేశ్‌ఖాలీకి వెళ్లి బాధిత మహిళలతో మాట్లాడాలనుకున్నాం. కానీ పోలీసులు వెళ్లనివ్వకుండా మమ్మల్ని కావాలని అరెస్ట్ చేసి సామాన్య ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. సెక్షన్ 144ను ఉల్లంఘించబోము అని చెప్పినా పోలీసులు వినడం లేదు’అని నిజనిర్ధారణ కమిటీ సభ్యురాలు చారుకన్నా తెలిపారు. కాగా, పశ్చిమబెంగాల్లోని సందేశ్‌ఖాలీలో టీఎంసీ నేత షాజహాన్ షేక్, అతని అనుచరులు తమపై లైంగిక దాడులు చేసేందుకు, తమ భూములు లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నారని అక్కడి మహిళలు కొంత కాలంగా ఆందోళన చేస్తున్నారు. ఈ ఆందోళనల నేపథ్యంలో



షాజహాన్‌ఖాన్ ఇంటిపై ఇటీవల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దాడులు కూడా జరిపింది. దాడులు జరుపుతున్న సమయంలో? షాజహాన్‌ఖాన్ మనుషులు ఈడీ సిబ్బందిపై దాడి చేసి వారి వాహనాలను ధ్వంసం చేశారు. ఈ ఘటన జరిగినప్పటి నుంచి షాజహాన్‌ఖాన్ పరారీలో ఉన్నాడు.

## ల్యాండవుతుండగా పైలట్ కళ్లలోకి లేజర్ లైట్.. గాల్లో 171 మంది ప్రాణాలు




**కోల్‌కతా:** బెంగళూరు నుంచి కోల్‌కతా వచ్చిన విమానానికి తృటిలో పెను ప్రమాదం తప్పింది. కోల్‌కతాకు చేరుకుని ల్యాండింగ్‌కు సిద్ధమైన సమయంలో అప్రోచ్ ఫన్నెల్ నుంచి విమానం కాక్‌పిట్‌లోకి గుర్తుతెలియని వ్యక్తులు లేజర్ లైట్ వేశారు. ఈ కిరణాలు పైలట్ కళ్లలో పడ్డాయి. ఈ నెల 23న రాత్రి 7.30 గంటలకు జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కాసేపట్లో ల్యాండ్ అయ్యేందుకు అవసరమైన ఆపరేషన్ చేస్తున్న సమయంలో పైలట్ కళ్లలో లేజర్ లైట్ పడటంతో అతడి కళ్లు కాసేపు కనిపించలేదు. దీంతో విమానం రన్ వే వైపు నిమిషానికి 1500 నుంచి 2000 అడుగుల వేగంతో కిందకు దూసుకువచ్చింది. ఈ సమయంలో విమానంలో 165 మంది ప్యాసింజర్లతో పాటు ఆరుగురు సిబ్బంది ఉన్నారు. చివరకు విమానం సేఫ్‌గా ల్యాండ్ అవడంతో అంతా ఊపిరి పీల్చుకు న్నారు . ప్రోటోకాల్ ప్రకారం ఇలాంటి ఘటనలు జరిగినపుడు విమానాన్ని ల్యాండ్ చేయకుండా మళ్లీ ఆకాశంలోకి తీసుకెళ్లి చక్కర్లు కొట్టాల్సి ఉంటుంది. ఈ ఘటనపై ఇండిగో సంస్థతో పాటు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ ఎయిర్‌పోర్ట్ సిబ్బంది స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. టేక్‌ఆఫ్, ల్యాండింగ్ సమయాల్లో పైలట్ల దృష్టి మరలితే ఘోర ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

## ప్రతిపక్షాల వల్లే బీజేపీ గెలుపు సాధ్యం



బీజేపీపై ప్రముఖ్య ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ అభియాన్ సంస్థ వ్యవస్థపకుడు ప్రశాంత్ కిషోర్ విమర్శలు గుప్పించారు. దేశంలోని యువత సమస్యలు, నిరుద్యోగంపై బీజేపీ వ్యవహరిస్తున్న తీరుపై ప్రశాంత్ కిషోర్ మండిపడ్డారు. ఓ టీవీ చానెల్ నిర్వహించిన కార్యక్రమంలో ప్రశాంత్ కిషోర్ పాల్గొన్నారు. దేశంలోని యువతకు సంబంధిచిన సమస్యలపై బీజేపీ ఒక్కమాట కూడా మాట్లాడకుండా వరుసగా ఎన్నికల్లో ఎలా గెలుస్తుంది? అనే ప్రశ్నకు సమాధానం చేప్పారు. 2014 నుంచి బీజేపీ పలు ఎన్నికల్లో ఘన విజయం సాధించడానికి ప్రతిపక్షాలు ఐకమత్యంగా లేకపోవటమే కారణమని తెలిపారు. ఎన్నికల్లో ప్రతిపక్షాలు.. ఓటర్లకు ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలకు వివరించటంలో విఫలం అయ్యాయి. ఓటర్లును తమవైపు మళ్లించుకోవటంలో ప్రతిపక్షాలు తరచూ వెనకబడటం వల్లే బీజేపీ మెరుగైన ఫలితాలు రాబట్టుకుంటోందనిపేర్కొన్నారు. ‘2019 సార్వత్రిక ఎన్నికల్లో సైతం వందమంది ఓటర్లలో సుమారు 38 మంది ప్రధాన మంత్రి మోదీ నాయకత్వానికి మద్దతుగా నిలిచారు. కానీ, 62 మంది ఓటర్లు వ్యతిరేకంగా ఆయనక ఓట్లు వేశారు. మెజార్టీ ఓటర్లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేయాలేకపోయారు. 62 మంది ఓటర్లు ప్రతిపక్షాల వైపు ఐక్యంగా ఉండలేకపోయారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న మేజార్టీ ఓటర్లంతా కూడా చెల్లాచెదురుగా ఉన్నారు. ఎవరూ ప్రభుత్వ వ్యతిరేక మేజార్టీ ఓటర్లను ఒక్కతాటిపైకి తీసుకురాలేకపోయారు’ అని ప్రశాంత్ కిషోర్ వెల్లడించారు. ఇక.. ప్రశాంత్ కిషోర్ ఇటీవల తన సంస్థ ‘జన్ సూరాజ్’ ద్వారా అత్యంత వెనబడిన తరగతులకు చెందిన సుమారు 75 మందిని 2025 బిహార్ అసెంబ్లీ ఎన్నికల బరితో దింపుతానని ప్రకటించారు. ప్రశాంత్ కిషోక్ ఎన్నికల వ్యూహకర్తగా బీజేపీ, జేడీ(యూ)- ఆర్జేడీ మహాఘట్‌బంధన్, డీఎంకే, తృణమూల్ కాంగ్రెస్‌తో పాటు పలు పార్టీలు అధికారంలోకి రావటానికి కృషి చేసిన విషయం తెలిసిందే.

## లోక్‌సభ ఎన్నికల వేళ.. బీఎస్పీకి షాక్

లక్నో: బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ(బీఎస్పీ) ఎంపీ రితేష్ పాండే బీఎస్పీ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. మామావతి నేతృత్వంలోని బీఎస్పీ పార్టీకి రాజీనామా చేసినట్లు ఎంపీ రితేష్ పాండే.. ఆదివారం సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ఆయన ఉత్తరప్రదేశ్‌లోని అంబేద్కర్‌నగర్ నుంచి లోక్‌సభ బీఎస్పీ ఎంపీగా ప్రాతినిధ్యం వస్తున్నారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆయన బీఎస్పీ రాజీనామా చేయటంతో బీజేపీలో చేరుతారన్న ఊహాగానాలు ఊపందుకున్నాయి %ఉత్తరప్రదేశ్ లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో సహకరించిన బీఎస్పీ పార్టీ నేతలు,కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ‘చాలా కాలంగా నాకు పార్టీలో ఎటువంటి గుర్తింపు లభించటం లేదు. పార్టీ సమావేశాల్లో కూడా నాకు సీనియర్ నేతలు తగిన ప్రాధాన్యత ఇవ్వటం లేదు. అయనా.. నా నియోజకర్గం ప్రజలు, పార్టీ కార్యకర్తలతో సమావేశం అవుతూ ఉన్నా. ఇక పార్టీని నా సేవలు అవసరం లేదని భావిస్తున్నా. అందుకే పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నా’ అని ఎంపీ రితేష్ పాండే తెలిపారు. మరోవైపు ఎంపీ రితేష్ పాండే బీజేపీ చేరుతారని ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి. 10 రోజుల క్రితం ప్రధాన మంత్రి నరేంద్రమోదీని కలిసిన పాండే.. ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో మోదీని ప్రశంసిస్తూ పోస్టులు పెట్టారు.

## విచారణకు హాజరుకాలేను.. సీబీఐకి కవిత లేఖ




**హైదరాబాద్:** రేపు విచారణకు హాజరుకాలేనంటూ సీబీఐకి ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. లేఖలో కీలక అంశాలను ప్రస్తావించిన ఆమె.. సీఆర్‌పీసీ సెక్షన్ 41ఏ కింద జారీ చేసిన నోటీసులను రద్దు చేయాలని కోరారు. ముందే నిర్ణయించిన కార్యక్రమాల దృష్ట్యా విచారణకు రాలేనని స్పష్టం చేశారు. సీబీఐ విచారణకు వర్చువల్‌గా అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. సీఆర్‌పీసీ సెక్షన్ 41ఏ కింద నోటీసులు ఇవ్వడం సరికాదన్నారు. “గతంలో సెక్షన్ 160 నోటీసుకు, 41ఏ నోటీసు పూర్తి విరుద్ధంగా ఉంది. సెక్షన్ 41ఏ కింద ఏ పరిస్థితుల్లో నోటీసులు ఇచ్చారో స్పష్టత లేదు. ఎన్నికల తరుణంలో నోటీసులు ఇవ్వడం అనేక ప్రశ్నలకు తావిస్తోంది. ఇది నా ప్రజాస్వామిక, రాజ్యాంగ హక్కులకు భంగం కలిగిస్తోంది. సీబీఐ ఆరోపణల్లో నా పాత్ర లేదు.. పైగా కేసు కోర్టులో పెండింగ్‌లో ఉంది.” అని లేఖలో కవిత పేర్కొన్నారు. “ఈడీ నోటీసులపై నేను సుప్రీంకోర్టును ఆశ్రయించా.. ఆ కేసు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది. నన్ను విచారణకు పిలవబోమని అదనపు సొలిసిటర్ జనరల్ చెప్పారు. సుప్రీంకోర్టులో హామీ సీబీఐకి కూడా వర్తిస్తుంది. సీబీఐ బృందం నా నివాసానికి వచ్చినప్పుడు విచారణకు సహకరించా. సీబీఐ దర్యాప్తునకు ఎప్పుడైనా సహకరిస్తా. కానీ 15 నెలల విరామం తర్వాత ఇప్పుడు పిలవడం.. సెక్షన్ల మార్పు అనేక అనుమానాలకు తావిస్తోంది. ఎంపీ ఎన్నికల దృష్ట్యా మా పార్టీ కొన్ని బాధ్యతలు అప్పగించింది. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రచారం, సమావేశాల షెడ్యూల్ ఖరారైంది. రానున్న 6 వారాల పాటు పార్టీ సమావేశాల్లో పాల్గొంటా. నా షెడ్యూల్ దృష్ట్యా రేపు విచారణకు హాజరుకాలేను” అని కవిత లేఖలో స్పష్టం చేశారు.

## ఇక పొత్తు కుదిరినట్టే.. ఎట్టకేలకు రాహుల్ న్యాయ యాత్రలో అఖిలేశ్ యాదవ్..



రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో సీట్ల పొత్తు పొసగక ఎడమొహం పెడమొహంగా ఉన్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, బీఎస్పీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ లు ఇవాళ ఒక్కచోట కలుసుకున్నారు. రాహుల్ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా ఆగ్రాలో అఖిలేష్ యాదవ్ ఈ యాత్రలో చేరారు. ఈ మేరకు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షించడమే రాబోయే రోజుల్లో అతిపెద్ద సవాల్ అని రాహుల్ అన్నారు. ‘బీజేపీ హటావో, దేశ్ బచావో” అని అఖిలేష్ యాదవ్ పిలుపునిచ్చారు. ఎంపీ ఎలక్షన్ల కోసం కాంగ్రెస్, ఎస్పీల మధ్య సీట్ల పంపకాల ఒప్పందం ప్రకారం ఉత్తరప్రదేశ్‌లోని 80 లోక్‌సభ స్థానాలకు గాను ఎస్పీ 63 స్థానాల్లో, కాంగ్రెస్ 17 స్థానాల్లో పోటీ చేయనుంది. ఈ రోజు తెల్లవారుజామున కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ అలీగఢ్‌లో యాత్రలో పాల్గొన్నారు. ఈ యాత్ర అలీఘర్ డివిజన్ నుంచి అమ్రోహా, సంభాల్, బులంద్‌షహర్, అలీఘర్, హత్రాస్ మీదుగా సాగి ఆగ్రా డివిజన్‌లోకి ప్రవేశించింది. దేశంలో నిరుద్యోగం, రైతు సమస్యలు, ద్రవ్యోల్బణం పెరిగిపోయాయంటూ బీజేపీపై ప్రియాంక గాంధీ మండిపడ్డారు. మోదీ ప్రభుత్వంలో పేదలు అన్యాయాన్ని ఎదుర్కొంటున్నారని రాహుల్ గాంధీ విమర్శించారు. రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్‌లు ఏడేళ్ల క్రితం ఆగ్రాలోనే ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు - 2017 సందర్భంగా 12 కిలోమీటర్లు రోడ్ షో చేశారు. కాగా.. ప్రస్తుతం భారత్ జోడో న్యాయ్ యాత్ర సాగుతున్న అలీగఢ్, హత్రాస్ (రిజర్వ్‌డ్), ఆగ్రా (రిజర్వ్‌డ్), ఫతేపూర్ సిక్రీలను 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ గెలుచుకోవడం గమనార్హం.

## బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు.. ఎనిమిదిమంది మృతి!



ఉత్తరప్రదేశ్‌లోని కౌశాంబి జిల్లాలోని ఓ బాణసంచా ఫ్యాక్టరీలో భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు ఎనిమిది మృతదేహాలు లభ్యమైనట్లు ప్రాథమిక సమాచారం. ఈ ఘటనలో పలువురు తీవ్ర గాయాలపాలయ్యారు. సంఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక యంత్రాలు మంటలను ఆపేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ ఘటన జిల్లాలోని కోఖ్‌రాజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భర్వారీ పట్టణంలో చోటుచేసుకుంది. ఇప్పటి వరకు ఫ్యాక్టరీలో చిక్కుకున్న 10 మంది బాధితులను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. వీరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు సమాచారం. ఫ్యాక్టరీలో ఇంకా ఎనిమిది మంది చిక్కుకున్నారని స్థానికులు అంటున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న యూపీ సీఎం యోగి అధికారులను అప్రమత్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, సహాయక చర్యలను వేగవంతం చేయాలని, క్షతగాత్రులకు తగిన చికిత్స అందించాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు.

# రూ.500లకే.. గ్యాస్ సిలిండర్

అయితే, మహాలక్ష్మి పథకం అమలుకు ప్రభుత్వం సిద్ధమైంది.. రూ.500 గ్యాస్ సిలిండర్ పథకానికి రూ.80 కోట్ల విడుదలకు అనుమతిస్తూ పౌరసరఫరాల శాఖ శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ఆరు గ్యారంటీల అమలులో భాగంగా రూ.500 సిలిండర్ పథకాన్ని ఈ నెల 27వ తేదీన ప్రారంభిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. తెలంగాణ ప్రజలకు గుడ్ న్యూస్.. ఇకపై రూ.500లకే గ్యాస్ సిలిండర్.. నిధులు విడుదల చేసిన ప్రభుత్వం.. తెలంగాణలో మరో రెండు గ్యారంటీల అమలుకు సిద్ధమైన సర్కార్.. అందుకు అవసరమైన నిధులను కూడా రిలీజ్ చేస్తోంది. మహాలక్ష్మిలో భాగంగా.. 500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకంలో భాగంగా.. 200 యూనిట్లలోపు వాడే వారికి ఉచిత కరెంట్ పథకాలను ప్రారంభించేందుకు రేవంత్ నేతృత్వంలోని ప్రభుత్వం సిద్ధమవుతుతోంది. చేవెళ్ల వేదికగా.. భారీ బహిరంగ సభ నిర్వహించి, ప్రియాంక గాంధీని పిలిచి.. ఈ రెండు గ్యారంటీలకు శ్రీకారం చుట్టబోతోంది తెలంగాణ సర్కార్. తెల్లరేషన్ కార్డు ఉన్నవారందరికీ.. ఈ రెండు పథకాలు వర్తిస్తాయని ప్రభుత్వం పేర్కొంది. అయితే, మహాలక్ష్మి పథకం అమలుకు ప్రభుత్వం సిద్ధమైంది.. రూ.500 గ్యాస్ సిలిండర్ పథకానికి రూ.80 కోట్ల విడుదలకు అనుమతిస్తూ పౌరసరఫరాల శాఖ శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ఆరు గ్యారంటీల అమలులో భాగంగా రూ.500 సిలిండర్ పథకాన్ని ఈ నెల 27వ తేదీన ప్రారంభిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు పథకానికి నిధుల విడుదలకు అనుమతిస్తూ పౌరసరఫరాల శాఖ పాలనాపరమైన ఉత్తర్వులిచ్చింది.



**సబ్సిడీ గ్యాస్ అర్హతకు సమస్యలు..**

అయితే, మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ పథకానికి 40 లక్షల మంది రేషన్ కార్డు లబ్ధిదారులు అర్హులుగా ఉన్నట్లు ప్రభుత్వం ఇటీవల చెప్పింది.. అయితే సబ్సిడీ వంట గ్యాస్ స్కీంకు రేషన్‌కార్డు కు లింకు పెట్టడం ఆందోళన కలిగిస్తోంది. ఆహార భద్రత (రేషన్) కార్డులు కలిగిన నిరుపేద కుటుంబాలకు మాత్రమే సబ్సిడీ వంట గ్యాస్ సిలిండర్లు పొందేందుకు అర్హులు.. అయితే, వంటగ్యాస్ కనెక్షన్‌దారుల్లో సగానికి పైగా కుటుంబాలకు రేషన్ కార్డులు లేవు.. ముఖ్యంగా గత పదేళ్లలో అనేక కుటుంబాల్లోని సభ్యులు వివాహాలతో వేరుపడడం, కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేయకపోవడంతో కార్డులు లేని కుటుంబాల సంఖ్య బాగా పెరిగినట్లు అధికారులు చెబుతున్నారు. అది సబ్సిడీ గ్యాస్ అర్హతకు సమస్యగా మారిందంటున్నారు. అంతేకాకుండా.. ప్రధాన మంత్రి ఉజ్వల కల్యాణ్ యోజన పథకం లబ్ధిదారులకు ఈ పథకం వర్తిస్తుందా లేదా.. అన్నది కూడా తెలియాల్సి ఉంది.

# న్యూయార్క్ నగరంలా భాగ్యనగరం..

-మొదటి పేజి తరువాయి

సీఎం. వెంటనే చర్యలు తీసుకోవాలంటూ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో విలువైన ప్రభుత్వ ఆస్తుల జాబితాను ప్రభుత్వానికి అప్పజెప్పాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్‌లో ఏవైనా ప్రారంభోత్సవాలు ఉంటే వారం రోజుల్లో పెట్టుకోవాలని సూచన చేశారు. మెట్రో కొత్త మార్గాలకు త్వరలో శంకుస్థాపనకు రెడీ చేయాలంటూ అధికారులను ఆదేశించారు సీఎం రేవంత్. హెచ్ఎండీఏ కార్యాలయంలో వాటర్ వర్క్స్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, జీహెచ్ఎంసీపై నాలుగు గంటలపాటు సుదీర్ఘ సమీక్ష చేశారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉన్నతాధికారులు దాన కిషోర్, ఆమ్రపాలి తదితరులు పాల్గొన్నారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో బిల్డింగ్ పర్మిషన్స్ ఫైల్స్ క్లియర్‌గా ఉండాలని ఆదేశించారు సీఎం రేవంత్. చాలా బిల్డింగ్స్‌కి ఆన్‌లైన్ లేకుండా ఇష్టనుసారంగా పర్మిషన్లు ఇచ్చారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతులకు సంబంధించిన ఫైల్స్ కనిపించకపోవడమేంటని ప్రశ్నించారు. 15 రోజుల్లో హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీలో విజిలెన్స్ దాడులు జరుగుతాయి. ఇష్టానుసారంగా వ్యవహరించిన అధికారులు ఇంటికిపోతారని వార్నింగ్ ఇచ్చారు సీఎం. ఇక హెచ్ఎండీఏ వెబ్‌సైట్ నుంచి చెరువుల ఆన్‌లైన్ డేటా ఎందుకు డిలీట్ అవుతోందని ప్రశ్నించారు. 3,500 చెరువుల డేటా ఆన్‌లైన్‌లో ఉండాల్సిందేనన్నారు. చెరువులు ఆక్రమణకు గురికాకుండా వెంటనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కమీషనర్ లేని మున్సిపాలిటీల్లో గ్రూప్ 1అధికారులను




నియమించాలని ఆదేశించారు సీఎం రేవంత్ రెడ్డి. మున్సిపాలిటీల్లో పని చేసే మున్సిపల్ వర్కర్లకు ప్రమాద బీమా కల్పించడంపై అధ్యయనం చేయాలని ఆదేశాలు చేశారు. జీహెచ్ఎంసీలో వయస్సు పైబడిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం ఇవ్వాలని సూచించారు. కాలనీల్లో పర్యటించని జోనల్ కమిషనర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కుర్చీల్లో కూర్చొనే పోస్టులు కావాలంటే ఇస్తాం.. లేదంటే ఇంటికి వెళ్లిపోవచ్చని జోనల్ కమిషనర్లకు సీఎం హెచ్చరించారు. హైదరాబాద్‌లో ప్రైవేట్ సెక్టార్‌లో మల్టీ లెవల్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. హైదరాబాద్‌లో న్యూయార్క్ టైమ్ స్క్వేర్ తరహాలో వీడియో ప్రకటనల బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. మల్టీ యుటిలిటీ టవర్స్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. వీధి దీపాలు మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే హైదరాబాద్ నగరానికి మంచి నీటి కొరత లేకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. స్థానిక చెరువులను స్టోరేజీ ట్యాంకులుగా ఉపయోగించుకోవాలని సూచించారు. వచ్చే 50 ఏళ్లు తాగు నీటి అవసరాల కోసం ప్రణాళికలు రచించాలని అధికారులకు సూచించారు.

# మా కారు సర్వీసుకు మాత్రమే వెళ్లింది

-మొదటి పేజి తరువాయి

సాధించుకోవాలంటూ పిలుపునిచ్చారు. అలాగే అచ్చంపేటలో పూర్వ వైభవం సాధించుకోవాలని సూచించారు. కేసీఆర్ నాయకత్వంలో 14 ఏళ్లు ఉద్యమం చేశామని.. 24 ఏళ్ల పాటు కారు 100 కి.మీ. వేగంతో జోరుగా వెళ్లిందని, ప్రస్తుతం సర్వీసుకు మాత్రమే వెళ్లిందని, మళ్లీ తిరిగి వస్తుందంటూ కేటీఆర్ వ్యాఖ్యానించారు.

**నేను విదేశాల్లో ఉండటం వల్ల రాలేక పోయాను: కేటీఆర్**

ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో చనిపోయిన విషయం తెలుసుకొని విస్మయానికి గురి అయ్యానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. తాను విదేశాల్లో ఉండటం వల్ల రాలేక పోయానని, లాస్యను గత 10 రోజులుగా అనేక ప్రమాదాలు వెంటాడాయని అన్నారు. గత ఏడాది ఆమె తండ్రి సాయన్న చనిపోయారని, ఇప్పుడు ఈమె చనిపోవటం బాధాకరమని అన్నారు. లాస్య కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఆమె కుటుంబానికి ధైర్యం ఇవ్వాలని భగవంతుణ్ణి కోరుకుంటున్నానని కేటీఆర్ అన్నారు. ఆ కుటుంబాన్ని ఆయన ఇవాళ పరామర్శించారు.

కాగా కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శుక్రవారం, పటాన్‌చెరు సమీపంలో ఓఆర్ఆర్‌పై ఆమె ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో లాస్య అక్కడికక్కడే మరణించారు. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని చికిత్స నిమిత్తం దగ్గరలోని ఆసుపత్రికి తరలించారు. నందిత మృతితో కుటుంబ సభ్యులు, అభిమానులు, అనుచరులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ నుంచి లాస్య నందిత




ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

**లంకె బిందెల కోసం ఎవరు తిరుగుతారో తెలుసు: కేటీఆర్**

కుడితిలో పడ్డ ఎలుకల పరిస్థితిగా కాంగ్రెస్ స్థితి ఉందని మాజీ మంత్రి కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఆదివారం ఆయన అచ్చంపేటలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. "లంకె బిందెల కోసం ఎవరు తిరుగుతారో మీకే తెలుసు. రేవంత్‌రెడ్డి తిరిగి పాతమూలాలకు పోతున్నట్టు ఉంది. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి" అంటూ ప్రశ్నించారు. "పథకాలు అమలు కోసం కొత్త కొర్రీలు పెడుతున్నారు. మార్చి 17 వరకు వేచి చూద్దాం.. అవసరమైతే 6 నెలలు ఆగుదాం. ఇంకా రైతు బంధు ఎప్పటికీ వస్తుందో తెలియని దుస్థితి నెలకొంది. గవర్నర్ ప్రసంగంలో కేసీఆర్ పాలనపై తప్పుడు ప్రకటన చేయించారు. మోదీ హవా లేదు.. బోడీ లేదు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వని పార్టీ బీజేపీ. కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించిన చరిత్ర కాంగ్రెస్‌ది. మనం ప్రతిఘటిస్తే తిరిగి తీర్మానం చేశారు" అని కేటీఆర్ పేర్కొన్నారు. మన ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వకుండా అప్పర్ భద్రాకు మోదీ ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చింది " అంటూ విమర్శలు గుప్పించారు. "కారు సర్వీసింగ్‌కు పోయింది.. తిరిగి మంచి స్పీడుతో వస్తుంది. జైత్రయాత్ర పార్లమెంట్ ఎన్నికల నుంచి కొనసాగించాలి. ఎవరికి ఎక్కడ ఆపద వచ్చినా అండగా ఉంటాం. తెలంగాణ కోసం కొట్లాడే పార్టీ బీఆర్ఎస్ మాత్రమే. జైత్రయాత్ర పార్లమెంట్ ఎన్నికల నుంచే కొనసాగించాలి. ఎవరికి ఎక్కడ ఆపద వచ్చినా తామంతా గంటలో వచ్చి

# గెలుపు గుర్రాలకే సీట్లు

-మొదటి పేజి తరువాయి

కార్యదర్శి శివప్రకాశ్, తెలంగాణ నుంచి రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, సీనియర్ నేతలు బండి సంజయ్, డా. కే. లక్ష్మణ్, డీకే అరుణ, జితేందర్ రెడ్డి, ఈటల రాజేందర్ తదితరులు హాజరయ్యారు. 17 లోక్‌సభ స్థానాల్లో నలుగురు సిట్టింగ్ అభ్యర్థులుండగా.. మిగతా 13 స్థానాల్లో ఆశావహులు, వారి బలాబలాలు, సామాజిక సమీకరణాలపై చర్చించింది. సిట్టింగ్ స్థానాల్లో ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానంపై ఎంపీ సోయం బాపూరావుతో పాటు మరికొందరి పేర్లను కూడా పరిశీలించినట్టు తెలుస్తుంది. మిగతా 13 స్థానాల్లో ఒక్కో స్థానానికి ముగ్గురు నుంచి ఐదుగురు వరకు ఆశావహులున్నారు. మహబూబ్‌నగర్ స్థానం నుంచి డీకే అరుణ్, జితేందర్ రెడ్డి ఇద్దరూ పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ఇద్దరిలో ఒకరి పేరును నాయకత్వం ఖరారు చేసే అవకాశం ఉంది. మల్కాజిగిరి, జహీరాబాద్ నియోజకవర్గాలకు ఎక్కువ మంది పోటీపడుతున్నారు. మల్కాజిగిరి నుంచి పోటీ చేసేందుకు ఈటల రాజేందర్ ఆసక్తి చూపుతుండగా.. జాతీయ నేతల్లో మురళీధర్ రావు పేరు కూడా బలంగా వినిపిస్తుంది. మరోవైపు మల్కాజ్‌గిరి నుంచి ప్రైవేట్ విద్యా సంస్థల అధిపతి మల్క కొమురయ్య పేరును కూడా పార్టీ నాయకత్వం పరిశీలిస్తుంది. ఇక జహీరాబాద్ నియోజకవర్గం నుంచి జైపాల్ రెడ్డి, సురేశ్ రెడ్డితోపాటు సినీ నిర్మాత దిల్ రాజు కుటుంబం నుంచి గురించి చర్చించినట్టు తెలుస్తుంది. ఇదే నియోజకవర్గం నుంచి వరుసగా 2 పర్యాయాలు ప్రాతినిథ్యం వహించిన బీఆర్ఎస్ ఎంపీ బీబీ పాటిల్ బీజేపీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నట్టు చర్చ జరిగింది. బీబీ పాటిల్ తరహాలోనే బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీల్లో మరికొందరు బీజేపీలో చేరేందుకు మంతనాలు సాగిస్తున్నారు. వారి పేర్లను కూడా ఈ సమావేశంలో చర్చించినట్టు తెలిసింది. ఇక అభ్యర్థుల ఎంపికపై పార్లమెంటరీ బోర్డు నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు రాజ్యసభ సభ్యులు, బీజేపీ పార్లమెంటరీ బోర్డ్ సభ్యులు డా.లక్ష్మణ్. రాష్ట్ర కోర్ కమిటీ ఎంపిక చేసిన సుమారు 50 పేర్లతో కూడిన జాబితాను నడ్డాకు అందజేశారు కిషన్ రెడ్డి. ఫిబ్రవరి 29న బీజేపీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ లేదా బీజేపీ పార్లమెంటరీ బోర్డు సమావేశం జరగనున్నట్టు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ సమావేశంలో తెలంగాణ నుంచి మెజారిటీ లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసే అవకాశం ఉంది.

## అవగాహనా లేక అప్పట్లో బీజేపీలో చేరా: జగ్గారెడ్డి



**హైదరాబాద్:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణపై ప్రేమతో టీఆర్ఎస్ పార్టీని స్థాపించలేదని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి అన్నారు. కేవలం రాజకీయం కోసమే పెట్టాడని మండిపడ్డారు. ఆయన ఆదివారం మీడియా చిట్చాట్‌లో మాట్లాడారు. 'దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి నా ధైర్యం చూసి.. కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. రాహుల్ గాంధీని ప్రధానిగా కాకుండా బీఆర్ఎస్, బీజేపీ పనిచేస్తుంది. రాష్ట్రంలో 14 సీట్లు గెలవడమే మా టార్గెట్. దాన్ని అడ్డుకోడానికి బీఆర్ఎస్, బీజేపీ కుట్రలు చేస్తున్నాయి. ..లిక్కర్ స్కామ్ తెరపైకి వచ్చినప్పుడు బండి సంజయ్.. కవిత అరెస్ట్ అవుతుందని చెప్పిండు ఏమైంది. ఇప్పుడు కవితకు నోటీసుల విషయం కూడా అంతా డ్రామానే. అవగాహనా లేక అప్పట్లో బీజేపీలో చేరాను. గాంధీ కుటుంబంపై ప్రేమతోనే కాంగ్రెస్‌లో చేరాను. రాహుల్ అంటే నాకు పిచ్చి.. గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబం. రాహుల్‌ను ప్రధానమంత్రి చేయడం కోసం నిర్విరామంగా పనిచేస్తా' అని జగ్గారెడ్డి తెలిపారు.

## ఎంపీ ఎన్నికలు కాగానే రాహుల్ గాంధీ అక్కడికే వెళ్తారు.. కిషన్‌రెడ్డి హాట్ కామెంట్స్




**మెదక్:** ఏప్రిల్ మొదటివారంలో పార్లమెంట్ ఎన్నికలు రాబోతున్నాయని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం నాడు బీజేపీ విజయ సంకల్ప యాత్ర తూప్రాన్ చేరుకుంది. ఈ యాత్రలో కిషన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి భవిష్యత్తు లేదని.. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీ ఒక్క ఎంపీ సీటు గెలవకున్న నష్టం లేదని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అవినీతి పార్టీలు, కుటుంబ పార్టీలు అని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాలు చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎంపీ ఎన్నికల్లో బీజేపీని దెబ్బతీసేందుకు ప్రయత్నం చేస్తున్నాయని విరుచుకుపడ్డారు.

**రేవంత్‌కు ఆ సత్తా లేదు..**

పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 17కి 17 సీట్లు తామే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్‌ను రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ఓడిస్తామని హెచ్చరించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఎంపీ ఎన్నికల తర్వాత విదేశాలకు వెళ్లిపోతారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి నాయకుడు లేరని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకి ఓటేస్తే వృథా అయినట్టేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసే సత్తా సీఎం రేవంత్ రెడ్డికి లేదని చెప్పారు. ఇంకో రెండు నెలలు అయితే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి వస్తుందని వివరించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే నాయకులను గ్రామాల్లో తిరగనీయబోమని కిషన్‌రెడ్డి హెచ్చరించారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మావోయిస్టుల అరెస్ట్



**భద్రాద్రి కొత్తగూడెం:** జిల్లాలోని జూలూరుపాడు మండలంలో నలుగురు మావోయిస్టు దళ సభ్యులను ఆదివారం నాడు చత్తీస్‌ఘడ్ పోలీసులు అరెస్ట్ చేశారు. జూలూరుపాడు మండల పరిధిలోని అనంతారం గ్రామంలో మిర్చి కోతకు వచ్చిన చత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన వలస కూలీలలో దళ సభ్యులు ఉన్నట్లుగా సాంకేతిక పరిజ్ఞానంతో పోలీసులు గుర్తించారు. సివిల్ డ్రెస్సుల్లో నిఘా ఏర్పాటు చేసి దళ సభ్యులను పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. వారి వద్ద నుంచి ఆయుధాలు స్వాధీనం చేసుకొని వాహనంలో దళ సభ్యులను తరలించినట్లు సమాచారం. దీంతో అప్రమత్తమైన జూలూరుపాడు పోలీసులు వలస కూలీల పలు స్థావరాలకు వెళ్లి విస్తృతంగా సోదాలు చేపట్టారు.

## సంపాదకీయం

# పక్కా ప్రణాళిక లేకపోవడమే ఇబ్బంది

వ్యవసాయ ప్రణాళికలను తయారు చేయకుండా రైతుల ఇష్టా నిష్టాలపై వ్యవసాయ ఉత్ప త్తులను సాగించింది. అంత కుముందు ఉన్న వ్యవసాయ ప్రణాళికలను 2021 ?22 నుండి పూర్తిగా ఎత్తి వేసింది. మార్కెట్ ధరలను బట్టి రైతులు పంటలు పండించడమే తప్ప ప్రణాళికా బద్ధంగా వ్యవసాయ ఉత్పత్తి జరగలేదు. వ్యవసాయ ప్రణాళిక ద్వారా రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తులు చేయాలని జరిపిన ఆందోళనలు ప్రభుత్వం పట్టించుకోలేదు. వరి, పత్తి పంటలకు ఇచ్చిన ప్రాధాన్యం ఇతర పంటలకు ఇవ్వలేదు. రాష్ట్రంలో సాగుభూమి 21163 లక్షల ఎకరాలు కాగా, వాస్తవంగా సాగుచేసింది 11123 లక్షల ఎకరాలు మాత్రమే. అందులో యాసంగి 70 లక్షల ఎకరాలు మాత్రమే సాగయింది. అనగా వానాకాలం, యాసంగి కలిసి 200 లక్షల ఎకరాలు మాత్రమే సాగయింది. చాలామంది రైతులు చవిటి భూములలో కూడా పత్తి లాంటి పంటలు వేసి నష్టపోతున్నారు. ఏ భూమిలో ఏ పంటలు వేయాలన్నది భూసార పరీక్షలు నిర్వహించి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించాలి. భూసార పరీక్షలు జరిపి రైతులకు 'సాయిల్ హెల్త్ కార్డు' ఇవ్వాలి. భూసార పరీక్షలు జరపడం పదేళ్లుగా అమలు చేయనందున రైతులు తమకు తోచిన పంటలు పండిస్తున్నారు. పప్పులు, నూనెలు, ముతకధాన్యాల ఉత్పత్తులు హెచ్చుతగ్గులకు గురవు తున్నాయి. ముతక ధాన్యాల ఉప ఉత్పత్తులు దిగుమతులు చేసుకుంటున్నాము. ఒకవైపున జనాభా 1.9 శాతం పెరుగుతుండగా వ్యవసాయ భూమి విస్తీర్ణం తగ్గుతున్నది. పెరుగు తున్న జనాభాకు అనుగుణంగా వ్యవసాయ ఉత్పత్తి, ఉత్పాదకతలు నిరంతరం పెరగాలి. ఇందుకుపంటల పరిశోధనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలి. 2014 తర్వాత నుంచి వ్యవసాయ పరిశోధనా ఫలితాలను కూడా దిగుమతి చేసు కున్నాము. మోన్‌శాంటో, డ్యూపాంట్, కార్గిల్, సింజెంటా, బేయర్ లాంటి సంస్థలు వ్యవసాయ పరిశోధనలు చేసి లాభాలు సంపాదిస్తున్నాయి. రాష్ట్ర వాతావరణానికి అనుకూలంగా ప్రాంతీయంగా వ్యవసాయ పరిశోధనలు జరగాలి. ఇతర దేశాలలోని పరిశోధనా ఫలితాలను వినియోగించడం ద్వారాపంటల ఉత్పత్తులు దెబ్బతిని రైతులు నష్ట పోతు న్నారు. ప్రతి మూడువేల ఎకరాలకు ఒక ఏఈఓను (వ్యవసాయ విస్తరణాధికారి) నియమించాలని రైతులు ఆందోళన నిర్వహించారు. అయినప్పటికీ నేటికీ తగినంతమంది వ్యవసాయ అధికారులను గత ప్రభుత్వం నియమించలేదు. హార్టికల్చర్ శాఖలో 2179 పోస్టులకు గాను 901 ఖాళీగా ఉన్నాయి. వ్యవసాయ శాఖలో 2,800 పోస్టులు ఖాళీలున్నాయి. రాష్ట్రంలో 1,167 గోదాముల ద్వారా 24.74 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సౌకర్యాన్ని కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో 2014 వరకు 710 గోదాములలో 7.39 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం మాత్రమే ఉంది. ఆ తర్వాత ప్రకటించిన 457 గోదాముల నిర్మాణం నేటికీ పూర్తికాలేదు. వ్యవసాయ ఉత్పత్తులను గ్రేడింగ్ చేసి బాక్సులు లేదా సంచులలో నింపి గోదాములలో నిల్వ చేయాలి. వ్యవసాయ ఉత్పత్తులను ప్రాసెస్ చేసి అదనపు ఆదాయం వచ్చేవిధంగా ప్రణాళికను రూపొందించి ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలి.వ్యవసాయ ప్రణాళికలో పంట రుణాలుఅత్యంత కీలకమైనవి. రిజర్వు బ్యాంకు ఆదేశాల ప్రకారం బ్యాంకుల వాణిజ్య వ్యాపారంలో 40 శాతం వ్యవసాయ రంగానికి రుణాలివ్వాలి. అందులో 18 శాతం పంటరుణాలు ఇవ్వాలి. అందుకు తగినవిధంగా ప్రతి ఏటా మే నెలలో వ్యవసాయ రుణ ప్రణాళికను తయారుచేయాలి. కానీ వ్యవసాయ శాఖ ఆగస్టులో రుణప్రణాళికను విడుదల చేస్తున్నది. వ్యవసాయ బడ్జెట్ తగినంత కేటాయించకపోవడం వల్ల వ్యవసాయా భివృద్ధికి, నూతన టెక్నాలజీని వినియోగించడానికి ఆటంకాలు ఏర్పడుతున్నాయి. 2023?24లో రూ. 18,370 కోట్లు కేటాయింపులు చూపారు. కానీఇందులో రైతుబంధు రూ. 11,704 కోట్లు, రైతు బీమా రూ. 1,167 కోట్లు, వ్యవసాయ రుణమాఫీ రూ. 4,692 కోట్లు, మొత్తం రూ. 17,565 కోట్లు కేటాయించారు.ఈ పథకా లను మినహాయిస్తే వ్యవసాయానికి కేటాయించింది రూ. 807 కోట్లు మాత్రమే. వ్యవసాయ ప్రణాళికను శాస్త్రీయంగా రూపొందించడం వలన వ్యవసాయ ఉత్పత్తులు పెరగడానికి రాష్ట్రంలో వాతావరణ అనుకూలత ఉంది. సమ శీతోష్ణ వాతావరణం వలన రాష్ట్రంలో విత్తనోత్పత్తితో పాటు వాణిజ్య పంటలకు, హార్టికల్చర్ పంటలకు అవకాశాలున్నాయి. వాతావరణాన్ని బట్టిపంటలు పండించేందుకు తగిన శిక్షణనివ్వాలి. ప్రభుత్వ రంగంలోని పరిశోధనా కేంద్రాలకు శాస్త్ర వేత్తలను, నిధులను కేటాయించి అధికోత్పత్తికి దోహదం చేయాలి.

# విలువల కోసం పాటుపడిన కాటం




ఆయన నిజాం వ్యతిరేక పోరాటయోధులలో ప్రముఖుడు. స్వార్థం అనే పదాన్ని దగ్గరకు రానీయకుండా, రాజకీయ పదవులకు ఏనాడూ పాకులాడకుండా, కేవలం ప్రజలకు, విలువల కొరకు ఎంతటి వారినైనా, ఎదిరించి ధైర్యంగా నిర్మొహమాటంగా నిలబడటం ఆయనకే చెల్లింది. సంస్థానాలలో స్వాతంత్ర్య యోధులను కేంద్ర ప్రభుత్వం గుర్తించక పోవడాన్ని అవమానంగా భావించి, పోరాడి సంస్థానాలలోని స్వాతంత్ర్య యోధులకు కూడా పెన్షన్ సౌకర్యం లభింప చేసిన ఘనత ఆయనదే. హైదరాబాదు స్వాతంత్ర్య సమర చరిత్రను ప్రామాణిక పద్ధతుల్లో గ్రంథస్థం చేయించిన కృషీవలుడు ఆయన. వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు చెల్లవని కోర్టు తీర్పు ఇవ్వగా దాంతో బలహీన వర్గాల నాయకులందరిని ఒక తాటిపైకి తెచ్చి, ఒక కార్యవర్గాన్ని ఏర్పరిచి దానికి కన్వీనరు అయి సుప్రీం కోర్టుకు వెళ్లి హైకోర్టు తీర్పును రద్దు చేయించిన గొప్పతనం ఆయనదే. ఆంధ్ర ప్రదేశ్ లో తెలుగు అకాడమి లాగ హింది అకాడమి ఉండాలని ఉద్యమించి ప్రభుత్వాన్ని ఒప్పించి స్థాపించి దానికి తానే ఉపాధ్యక్షు లయ్యారు. ఆయనే పోరాట పటిమ కు, కార్యదీక్ష తకు నిలువుటద్దం గా నిలిచిన యోధుడు కాటం లక్ష్మి నారాయణ.


కాటం లక్ష్మీనారాయణ (సెప్టెంబరు 19, 1924 – ఫిబ్రవరి 25, 2010) రంగారెడ్డి జిల్లా శంషాబాదులో, లక్ష్మయ్య, సత్తెమ్మ దంపతులకు 1924 వ సంవత్సరంలో సెప్టెంబరు 19 న జన్మించారు. అయన తాత కాటం నారాయణ స్థానిక జమీందా రుల అకృత్యాలను ఎదిరించిన దైర్యవంతులు. తాత పేరుతో పాటు దైర్య సాహసాలు కూడా పుణికి తెచ్చుకున్నారు. 1942 అక్టోబరు 12 న బూర్గుల రామకృష్ణారావు చాదర్ ఘాట్ విక్టరీ ప్లే గ్రౌండులో సత్యాగ్రహం చేయడానికి సన్నాహాలు చేసిన సందర్భంలో నైజాము పోలీసులు బూర్గుల రామకృష్ణారావును, లక్ష్మీనారాయణను అరెస్ట్ చేశారు. అప్పటికి నారాయణ వయస్సు పంతొమ్మిది. అప్పటి నుండి లక్ష్మినారాయణ బూర్గుల రామకృష్ణారావుని గురువుగా బావించారు. పోలీసులు లక్ష్మినారాయణను ఏడు నెలల పాటు చెంచల్ గూడ జైల్లో వుంచారు. తర్వాత లక్ష్మినారాయణ న్యాయవిద్య పూర్తి చేసి బూర్గుల వారి వద్దనే జూనియర్ లాయర్ గా చేరారు. బూర్గుల తో పాటు అన్ని కార్య కలాపలాలలో క్రియా శీలక పాత్ర పోషించారు. ఆనాటి సామాజి క సమస్యలలో కూడా పాలు పంచు కున్నారు. నిజాం ప్రభుత్య ఆజ్ఞలను దిక్కరించి హింది పాఠశాలను స్థాపించాడు.

ఖాది వ్యాప్తి, దళిత జనోద్ధరణ వంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నాతు. ఆచార్య రంగా ప్రేరణతో 1945లో లక్ష్మి నారాయణ హైదరాబాదు యువ జన కాంగ్రేసు స్థాపించి తాను ప్రదాన కార్యదర్శిగా పనిచేశారు. లక్ష్మి నారాయణ ఏదో ఒక ఉద్యమంలో పాల్గొనడం, అరెస్ట్ కావడం, తిరిగి రావడం, మళ్లి జైలుకెళ్లడం నిత్య కృత్యం అయింది. నిజాం పాలన అంతమై, నూతన రాష్ట్రం ఏర్పాటు అయ్యాక, ఆర్థిక, సాంకేతిక, వైజ్ఞానిక రంగాలలో రాష్ట్ర పునర్ నిర్మాణానికి 1949 డిసెంబరులో "జనత" పేరుతో ఒక పత్రికను ప్రారంబించారు. గతంలో రజాకార్ల చేతిలో హతుడైన షోయ బుల్లా ఖాన్తో కలిసి పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం ఇప్పు డితనికి బాగా ఉపకరించింది. అంతే గాక రైతుల సమస్యల పరిష్కారానికి 1952లో రాష్ట్ర కర్షక సంఘాన్ని స్థాపించారు."తెలుగు భూమి" అనే మరొ పత్రికను 1969లో ప్రారంబించారు.ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు అకాడమి లాగ హింది అకాడమి ఉండాలని ఉద్యమించి ప్రభుత్వాన్ని ఒప్పించి స్థాపించి దానికి తానే ఉపాధ్యక్షు లయ్యారు. 1968లో హైకోర్టు వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు చెల్లవని తీర్పు ఇవ్వగా దాంతో బలహీన వర్గాల నాయకులందరిని ఒక తాటిపైకి తెచ్చి ఒక కార్యవర్గాన్ని ఏర్పరిచి దానికి కన్వీనరు అయి సుప్రీం కోర్టుకు వెళ్లి హైకోర్టు తీర్పును రద్దు చేయించారు. ఆ సందర్భంలో ఒక మహా సభ ఏర్పాటు చేయించారు. దానికి లక్షలాది మంది రాగా నాటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధి కూడా రావడం విశేషం.

లక్ష్మి నారాయణ సాధించిన ఘన విజయాలలో ఇది ఒకటి. స్వాతంత్ర్య ఉద్యమాలలో పాల్గొన్న యోధులకు పెన్షన్ ఒక వరం లాంటిది అని నమ్మేవారు లక్ష్మి నారాయణ. స్వతంత్ర భారత్‌లో ఈ అవకాశాన్ని అందరు వినియోగించు కుంటున్నా.... నిజాం పాలిత ప్రాంతాల యోధులకు ఆ అవకాశం రాలేదు. దీనిపై లక్ష్మినారాయణ కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపారు. కేంద్రం అంగీకరిం చక పోవడంతో లక్ష్మినారాయణ " తెలంగాణ సమర యోధుని సత్యా గ్రహం" అని రాసిన ఒక అట్టను మెడలో వేసుకుని ప్రధాని ఇంటి ముందు నిరాహార దీక్ష చేసారు.ఢిల్లీ పత్రికలు ప్రముఖంగా ఈ అంశాన్ని ప్రచురించాయి. దాంతో ఇందిరా గాంధీ లక్ష్మిణాయణను పిలిపించి కారణం అడగగా... "సంస్థానాలలో స్వాతంత్ర్య యోధులను మీరు గుర్తించక పోవడాన్ని మేము అవమానంగా భావిస్తున్నాము. బ్రిటిష్ ఆంధ్ర స్వాతంత్ర్య యోధులు ఒక బ్రిటిష్ వారితోనె పోరాడారు. కాని సంస్థాన లోని యోధులు అటు సంస్థానాధీ శులతోను, ఇటు బ్రిటిష్ వారితోను పోరాడారు. 15 ఆగస్టు మాకు స్వాతంత్ర్య దినం కాదా? హైదరా బాదు విముక్తి జరిగిన సెప్టెంబరు 17 ను స్వాతంత్ర్య దినంగా జరుపుకో మంటారా?

ఒక్క హైదరాబాదు సంస్థాన ప్రజలే కాదు పలు సంస్థానాల ప్రజలు భారతీయులు కారా? అవునా? కాదా? ముందు ఇది తేల్చండి? " అని సూటిగా, దైర్యంగా ఇందిరా గాంధిని ప్రశ్నించి యోధుడు లక్ష్మినారాయణ. దాంతో సంస్థానాల లోని స్వాతంత్ర్య యోధులకు కూడా పెన్షన్ సౌకర్యం లభించింది. ఈ యోధుడు సాధించిన అతి పెద్ద ఘన కార్యం. నేటికీ ప్రామాణిక గ్రంథంగా ఉన్న 844 పేజీల హైదరాబాదు స్వాతంత్ర్య సమర చరిత్రను ప్రామాణిక పద్ధతుల్లో గ్రంథస్థం చేయించారు... దాన్ని అప్పటి భారత రాష్ట్ర పతి జైల్ సింగ్ చేత ఆవిష్కరింప జేసారు. పి.వి.నరసింహ రావు, టి. అంజ య్య, కాసు బ్రంహానంద రెడ్డి, భవనం వెంకట్రామ రెడ్డి, నలుగురు ముఖ్య మంత్రులతో ఒక పెద్ద సభను నిర్వహించారు. అయన నిర్వహించిన సభలకు ప్రధాన మంత్రులు, రాష్ట్రపతులు, పీఠాధి పతులు, స్వాతంత్ర సమర యోధు లు, దలైలామ వంటి వారు కూడా పాల్గొనే వారు. ఆ మహా యోధు డు 2010 వ సంవత్సరం ఫిబ్రవరి 25 నాడు ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి ఏల్చూరి



ఏల్చూరి సుబ్రహ్మణ్యం ( ఆగష్టు 26, 1920 – ఫిబ్రవరి 25, 1995) ప్రసిద్ధ కవి, రచయిత, పాత్రి కేయులు. సహజ కవిగా, గొప్ప వక్తగా, ఉద్యమ ప్రవక్తగా, ప్రగతి శీల భావుకునిగా, తెలుగు సాహితీ లోకానికి సుపరిచితులు. ఆయన తెలుగు సాహిత్యంలో ప్రాముఖ్యత వహించిన అభ్యుదయ కవిత్వో ద్యమ ఆద్యుల్లో ఒకరు. అభ్యుద య కవితా యుగంలో ప్రగతి శీల భావ దురంధరులైన బెల్లం కొండ రామదాసు, కుందుర్తి ఆంజనేయు లుతో కూడి, ఏల్చూరి సుబ్రహ్మ ణ్యం వెలువరించిన తొలి కావ్యం నయా గరా కవితల సంపుటి. అలా ముగ్గురు అభ్యు దయ నయాగరా కవులలో ఏల్చూరి ఒకరుగా నిలిచారు. తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఏల్చూరి సుబ్రహ్మణ్యం ఆగష్టు 25, 1920న రామయ్య. సుబ్బాయమ్మ దంపతులకు జన్మించారు. మద్దులపల్లి గురుబ్రహ్మశర్మ, భాగవతుల వెంకట సుబ్బారావు, అక్కిరాజు రామాపతి రావు, నాయని సుబ్బారావు తదితరుల వద్ద చిన్ననాడు విద్యా బుద్దులు నేర్చారు. కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ ఇంట్లోనే ఉండి, విజయవాడ యస్.ఆర్.ఆర్ కళాశాలలో బి.ఎ.డిగ్రీ చేశారు. కవి సామ్రాట్ శిష్యుడు అయిన నందమూరి తారక రామారావు తో చిన్ననాటి నుండి స్నేహం ఉంది. అలాగే కొంగర జగ్గయ్య, ఏల్చూరి సుబ్రహ్మణ్యం ప్రాణ స్నేహితుల్లా మెదిలారు. కుందుర్తి ఆంజనే యులు, బెల్లంకొండ రామ దాసు, ఏల్చూరి సుబ్రహ్మణ్యం ముగ్గురు విద్యార్థి దశలో చదువుతున్న రోజులలో పరిచయస్తులై, తరువాతి కాలంలో "నయాగరా" కవితా సంకలనం సమ కూర్పుకు కారకులు అయినారు.

'త్రివేణి' ఆంగ్లపత్రిక సంపాదకులు కోలవెన్ను రామకోటేశ్వరరావు, దేశిరాజు కృష్ణశర్మ, బెల్లంకొండ రాఘవరావు, గుడిపాటి వెంకట చలం, గుఱ్ఱం జాషువాల స్ఫూర్తిని పొంది, పులుపుల శివయ్య, కొల్లా వెంకయ్యల వల్ల కమ్యూనిస్టు ఉద్య మంలో కాలూనారు. 1940 లో నరసరావుపేటలో 'సన్యాసి' అన్న పత్రికను స్థాపించి అనిసెట్టి సుబ్బా రావు, దండమూడి కేశవరావు, బెల్లంకొండ రామదాసు, దేవరకొండ బాలగంగాధర తిలక్ మొదలైన కవుల తొలి రచనలను ఆ పత్రికలో ప్రచురించారు. అదే సంవత్సరంలో 'చిత్ర' అనే పత్రికను ప్రారంభిం చారు. 1941 లో నవ్యకళా పరి షత్తును స్థాపించి అనిసెట్టి సుబ్బా రావు, కుందుర్తి ఆంజనేయులు, బెల్లంకొండ రామదాసు, సముద్రాల రామానుజాచార్య, దేవరకొండ బాల గంగాధర తిలక్, రెంటాల గోపాలకృష్ణ మొదలైన అభ్యుదయ కవులు సభ్యులుగా కొనసాగారు. అలా ఆయా కవుల రచనలతో 1943 లో 'మాఘ్యమాల' కవితా సంపుటాన్ని వెలువరించారు. శ్రీశ్రీ కవిత్వ ప్రభావ స్ఫూర్తితో 1944 ఆగస్టులో బెల్లంకొండ రామదాసు, కుందుర్తి ఆంజనేయులు, ఏల్చూరి సుబ్రహ్మణ్యం ముగ్గురి కృషితో కవితా సంకలనం 'నయాగరా' వెలువడి అభ్యుదయ సాహిత్యోద్య మంలో అచ్చుయిన తొలి కవితా సంపుటంగా నిలిచి పోయింది. అనిసెట్టి సుబ్బారావు, లక్ష్మీదేవిల పెళ్ళి కానుకగా గుంటూరులో విశ్వనాథ సత్యనారాయణ చేతుల మీదుగా ఆవిష్కృతం అయింది.

నయాగర కవితా సంకలనంలో బెల్లంకొండ, ఏల్చూరి, కుందుర్తి ఒక్కొక్కరూ మూడేసి ఖండ కావ్యాలను రచించి 9 ఖండ కావ్యాల సంకలనంగా ప్రచురిం చారు. ఈ సంకలనంలో ...కుందుర్తి ఆంజనేయులు మూడు రచనలు... జయిస్తుంది, తరువాత, మన్యంలోబీ బెల్లంకొండ రామదాసువి... చెరసాల, నా గీతం, ఈ రోజునబీ అలాగే ఏల్చూరి సుబ్రహ్మణ్యం సంబంధిత....ప్రజాశక్తి, ఠాగూర్ చంద్ర సింగ్, విజయ ముద్ర ఖండ కావ్యాలు చేర్చ బడ్డాయి. 1956 లో తెలుగు సాహిత్యంలో ఏల్చూరి తొలి దీర్ఘ కవిత 'నవంబరు 7' విశాలాంధ్ర పత్రికలో వెలువడింది. తల్లావఝుల శివశంకర శాస్త్రి తో ఉన్న సాన్నిహిత్యం వల్ల ఏల్చూరి నవ్య సాహిత్య పరిషత్తు సభ్యునిగా చేరి, సమావే శాలకు హాజరయ్యారు. ప్రగతిశీల ఉద్యమాలలో పాల్గొ న్నారు. వందలాది రష్యన్ కవితలను ఆంగ్ల మాధ్యమం ద్వారా అనువదించారు. నృసింహ స్వామి పై శతకం కూడా రాశారు. శ్రీరంగం శ్రీనివాసరావు, ఆరుద్ర, అబ్బూరి వరదరాజేశ్వర రావు సంయుక్తంగా రాసిన "మేమే" కావ్యాన్ని సుబ్రహ్మణ్యంకు అంకితం ఇవ్వడం విశేషం.

ఆంగ్లంలో వచ్చిన వందలాది రష్యన్ కవితలను తెలుగులోకి అనువదించారు. సోవియట్ భూమి పత్రికలో సుమారు 40వేల పేజీల అనువాద రచన చేశారు అంటే ఆయన గొప్పతనం స్పష్టం అవుతుంది. అభ్యు దయ కవిగా, అంతకు మించి కృషి పాత్రికేయుడిగా ఆయన చేసిన కృషి సాటిలేనిది. 1940 లో నరసరావుపేటలో 'సన్యాసి' అనే పత్రికను స్థాపించి, ప్రముఖ కవుల రచనలు ప్రచురిం చారు. పొగాకు లోకం' (గుంటూరు) పత్రిక సంపాదకులుగా, 1941 – 42లో ఆంధ్ర సర్వస్వము సహాయ సంపాదకునిగా, 1954–56లో ఆకాశ వాణిలో స్క్రిప్టు రైటరుగా... రాయప్రోలు రాజశేఖర్, జలసూత్రం రుక్మీణనాథశాస్త్రి లతో కలిసి ఆకాశవాణికి ఎన్నో స్క్రిప్ట్ లందించారు. మద్రాస్‌లో సినిమా లకు పాటలు కూడా రాశారు. 1952లో సోషలిస్టు పత్రికలో, 1956లోనేత' పత్రిక సంపాద కులుగా, 1961–1988లో సోవియ ట్ భూమి పత్రిక సంపాదక వర్గంలో, తర్వాత మద్రాసులో అభ్యుదయ పత్రిక నిర్వాహకసభ్యునిగా పని చేశారు.ప్రముఖ వేణుగాన విద్వాంసులు ఏల్చూరి విజయ రాఘవరావు ఆయన సోదరులు కాగా, సాహితీవేత్త ఏల్చూరి మురళీధరరావు ఆయన కుమారుడు.

# స్థానిక వార్తలు

# వైరా లయన్స్ క్లబ్ కు ఎక్సలెన్సీ అవార్డు

**వాస్తవ నేస్తం,వైరా:** వైరా లయన్స్ క్లబ్ కు ఎక్సలెన్సీ అవార్డు లభించింది గత సంవత్సరం 465 సేవా కార్యక్రమాలకు మీల్స్ ఆన్ వీల్స్ పర్మినెంట్ ప్రాజెక్టులకు ఈ అవార్డు లభించింది. జిల్లా గవర్నర్ సిహెచ్ శివప్రసాద్ గాట్ అంబాసిడర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ తీగల మోహన్రావు చేతుల మీదుగా ఆదివారం ఖమ్మం లో జరిగిన మూడో క్యాబినెట్ సమావేశంలో చింతోజు నాగేశ్వరరావుకు అందజేశారు. ఎక్సలెన్స్ అవార్డు అందుకోవటం పట్ల పలువురు లయన్స్ క్లబ్ సభ్యులు అభినందనలు తెలియజేశారు. అనంతరం జిల్లా లయన్స్ క్లబ్ లో జరిగే సేవా కార్యక్రమాలు నిమిత్తం వైస్ డిస్టిక్ గవర్నర్ నంబూరు మధు రూ.50వేలు జిల్లా గవర్నర్ శివప్రసాద్ కు మల్టిపుల్ కౌన్సిల్ చైర్ పర్సన్ తీగల మోహన్ రావు చేతుల మీదుగా అందజేశారు. హెూటల్ కావేరి లో జరిగిన జిల్లా క్యాబినెట్ మీటింగ్ సమావేశం నందు ఆయన పాల్గొని మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ వైరాలో జరిగే సేవా కార్యక్రమాలు మరియు జిల్లాలో జరిగే సేవా కార్యక్రమాలకు తన యొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తానని నంబూరు మధు తెలిపారు. ఎక్సలెన్స్ అవార్డు రావడం పట్ల ఆయన అభినందించారు. చింతోజు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గత సంవత్సరం క్లబ్బులోని లయన్స్ సభ్యులందరూ నాకు అన్ని విధాలుగా సహకరించడంతో నేను అవార్డు క్లబ్ ద్వారా అందుకోవడం సంతోషకరంగా ఉందని తెలియజేశారు. పర్మినెంట్ ప్రాజెక్టులు మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమాలకు గాను ఎక్సలెన్సీ అవార్డు క్లబ్ ద్వారా అందుకున్న నాగేశ్వరరావును పలువురు అభినందనలు తెలియజేశారు. మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ తీగల మోహన్ రావు గాట్ అంబాసిడర్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ జిఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జిల్లా కమిటీ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు గజ్జల కృష్ణమూర్తి మాదినేని సునీత నూకల ప్రసాద్ రావు క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావ సెక్రటరీ అబ్బురి రమేష్




ట్రెజరర్ చింతలపుడి వెంకటేశ్వరరావు, నూకల శ్రీనివాసరావు మిట్టపల్లి సత్యంబాబు వై బుచ్చి రామారావు కాటేపల్లి రామకృష మిట్టపల్లి నాగేశ్వరరావు రాయపూడి వెంకటేష్ నాళ్ళ నాగేశ్వరరావు పులికృష్ణార్జునరావు మాదినేని దుర్గాప్రసాద్ కొత్త వెంకటేశ్వరరావు వజినేపల్లి చక్రవర్తి పెరుమాళ్ళ కృష్ణమూర్తి, తదితరులు అభినందనలు తెలియజేసినారు.

## దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**వాస్తవ నేస్తం,వైరా:** వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాస్ నాయక్ దాసాంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం ప్రారంభించారు. మహా అన్నదాన కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతా రాములు పురపాలక సంఘం చైర్మన్ సుతాకాని జైపాల్ పాలేటి నరసింహ రావుపొదిల హరినాథ్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారావుఆది ఆనందరావు మిట్టపల్లి నాగేశ్వరరావు, పదిమల పుష్పాలత రాజశేఖర్ చెరుకూరి కిరణ్, శ్రీదర్ఏదునూరి శ్రీను వాంకుడోత్ బిక్యతోటకూర గోపి శరత్ చౌదరితేజవత స్వామి మున్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## దాసాంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే



**వాస్తవ నేస్తం,వైరా:** మండలంలోని దాసాంజేనేయ్య స్వామి ఆలయంలో జరిగిన కళ్యాణ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ ఆదివారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మదన్ లాల్ కు సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికి పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతా రాములు,కౌన్సిలర్ మాదినేని సునీత పలువురు ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు మేతగా వరి పొలాలు



**వాస్తవ నేస్తం,అనంతగిరి:** నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలోని అనంతగిరి మండలంలోని పలు గ్రామాల్లో రైతులు వేసిన వరి పైరు పంట చేతికి వచ్చేసరికి నీరు అందక ఎండిపోయే పరిస్థితి నెలకొన్నది. బోర్లలో, బావుల్లో భూగర్భ జలాలు అడుగంటి పోయేసరికి రైతులు చేసేదేమీ లేక కొంతమేర పంటపై ఆశలు వదులుకొని పశువులకు మేతగా మేపుతున్నారు. సాగర్ నుండి ఒక తడి నీరు విడుదల చేసి ఎండిపోతున్న పంట పొలాలను ఆదుకోవాలని పలువురు రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## లక్ష్మీ పురం రామ లింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి రూ.3.20 కోట నిధులు మంజూరు

**వాస్తవ నేస్తం,వైరా:** మండలం లోని స్నానాల లక్ష్మీపురం గ్రామంలోని పురాతన రామలింగే శ్వర ఆలయ అభివృద్ధికి రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ అభివృద్ధి పనులకు వివిధ పనులకు రూ. 3.20 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్వగ్రామం స్నానాల లక్ష్మీ పురంలో రానున్న మహాశివరాత్రి ఐదు రోజుల పాటు జాతర జరగనుంది. అందుకోసం ఇప్పటికే వైరా ప్రాజెక్ట్ అలుగు వాగు పరివాహక ప్రాంతం లో మొదటి గ్రామంగా ఏటి ఒడ్డున ఉన్న రామ లింగేశ్వర స్వామి దేవాలయానికి పురాతన ప్రాముఖ్యత ఉన్నది.ఎన్నో ఏళ్లుగా మహా శివరాత్రి జాతర జరుగుతుంది. అట్టి దేవాలయానికి ఎండోమెంట్ డిపార్ట్ మెంట్ ఆలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.50 లక్షలు, అభిషేకం మండపానికి రూ.50 లక్షలు, ఆరుబయట వేదిక నిర్మాణానికి రూ.20 లక్షలు, దార్మెట్రీ – 1 కు 50 లక్షలు, దార్మెట్రి –2 కు 50 లక్షలు, స్నానపు గదులు, మరుగు దొడ్ల నిర్మాణానికి 50 లక్షలు,సత్రాల (విశ్రాంతి గదులు)నిర్మాణానికి 50 లక్షలు మొత్తం 3 కోట్ల ఇరవై లక్షలు మంజూరు చేసింది.

## వైభవంగా సీతారాముల కళ్యాణం





**వాస్తవ నేస్తం,వైరా:** పట్టణంలోని చెరువు గట్టు అలుగుల వద్ద దాసాంజనేయ స్వామి నాలుగో వార్షికోత్సవ సందర్భంగా సీతాం –ామచంద్రస్వామి వారి కళ్యాణం ఆలయ అర్చకులు ఆదిత్య శర్మ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. తెల్లవారు జామున ఏడు గంటల నుండి స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు అష్టోత్తర పూజలు నిర్వహించారు. హనుమాన్ చాలీసా భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులు భక్తిశ్రద్ధలతో ఆలయంలో పూజలు నిర్వహించి కళ్యాణం తిలకించి స్వామివారి తీర్థ ప్రసాదము స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. అనంతరంమధ్యాహ్నం మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ మాజీ శాసనసభ్యులు బానోతు మదన్ లాల్ అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. సీతారామ కళ్యాణం పూజా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్ఎంపీడబ్ల్యూఏ టిఎస్ ఎనిమిదో మహాసభను జయప్రదం చేయండి



**వాస్తవ నేస్తం,ఖమ్మం:** మార్చి 10వ తేదీన ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా 8 వ మహసభ నిర్వ హిస్తున్నట్లు ఆర్ఎంపి డబ్ల్యూఏ జిల్లా అద్యాక్షార్యదర్శులు బోమ్మినేని కొండలరావు బోయినపల్లి శ్రీనివాస్ రావు లు పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం పట్టణంలో జిల్లా ముఖ్య నాయకులు మండలాద్యక్షార్య దర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎనిమిదో జిల్లా మహసభ విజయవంతం కోసం నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేయాల న్నారు. ఈమసహాభలో గ్రామీణ వైద్యులపై జరుగుతున్న దాడులు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆర్ఎంపి లకు ఇచ్చిన వాగ్దానాలు అమలు కోసం భవిష్యత్ కార్యాచరణ నిర్ణయాలు ప్రకటిస్తామన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ఎంపి సంఘాలను ఐక్యం చేసి ఆర్ఎంపి ల సమస్యలపై పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు. ఈకార్యక్రమం లో ఆర్ఎంపిడ బ్ల్యూఏ రాష్ట్ర కమిటీ సభ్యులు బిక్షమయ్య కోటేశ్వరరావు గౌరవ అద్యక్షుడు ఆవుకు వెంకటేశ్వర్లు జిల్లా సహయ కార్యదర్శి ఎస్వీ రామారావు నారాయణ రావు ప్రచార కార్యదర్శి జి రామారావు షేక్ ఖాసీం జలందర్ పెనుబల్లి వేంసూరు బోనకల్ మధిర ఎర్రుపాలెం తిరుమలయాపాలెం రఘు నాథపాలెం ఖమ్మం టౌన్ కొణిజర్ల వైరా మండలాద్యక్షార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లు వెంకటేశ్వర్లు కు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



**వాస్తవ నేస్తం,వైరా:** మండలంలోని స్నానాల లక్ష్మీపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మల్లు వెంకటేశ్వర్లు సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. సంస్మరణ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మల్లు రవి, ఎమ్మెల్యేలు మాలోతు రాందాస్ నాయక్, కోరం కనకయ్య మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ హాజరై స్వర్గీయ వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సంతాప కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ.. స్వర్గీయ డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు ఆయుష్ శాఖలో అడిషనల్ డైరెక్టర్ గా ఉత్తమ సేవలు అందించారని కొనియాడారు పేదవారికి ఆరోగ్యపరంగా ఉత్తమ సేవలు అందించారని అన్నారు.ఆయన సేవలు మరువలేని అని అన్నారు మల్లు వ్యవసాయ క్షేత్రంలో స్వర్గీయ మరియు వెంకటేశ్వర్లు జ్ఞాపకార్ధంగా మంత్రి తుమ్మల మొక్కలు నాటారు ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్ కోరం కనకయ్య మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు బెల్లం నాయక్ పొదిలి హరినాథ్ చెరుకూరి కిరణ్ సీతారాములు జడ్పిటిసి నంబూరి కనకదుర్గ మల్లు రామ కృష్ణ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ప్రజా ప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ కాళికా హనుమాన్ మందిరంలో జ్యోతిర్లింగ పడిపూజ




**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** సదాశివపేట పట్టణ పరిధిలోని సాగర్ నగర్ హనుమాన్ మందిరంలో ఆదివారం తైలం రమేష్ స్వామి దంపతుల ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం, బిల్వార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివ స్వాముల భజన ఆటపాటల కీర్తనలద్వారా భక్తులను ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మల్లికార్జున స్వామి, ఆలయ కమిటీ పెద్దలు బుక్ ని అశోక్ సాగర్, అనంత్ కిషన్ సాగర్, శ్రీనివాస సాగర్, నరసింహులు సాగర్, బక్కప్ప సాగర్, కొండల స్వామి, బాలు స్వామి, సత్యం స్వామి,తదితర శివ స్వాముల పాల్గొన్నారు.

## ంముస్లిం కబ్రస్థాన్ లో హైమాస్ లైటింగ్ ఏర్పాటు



**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** సదాశివపేట మండలంలోని కోనాపూర్ గ్రామంలో గ్రామ సామాజిక వేత్త కోనాపూర్ బక్కప్ప తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యలను పరిష్కరిస్తున్నారు. ఎల్లవేళలా మన గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో ముందు వుంటున్నారు. ఆదివారం మండలంలోని ముస్లిం కబ్రస్థాన్ లో సొంత నిధులతో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేశారు. ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ..కోనాపూర్ బక్కప్ప సేవలంను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## వార్డుల అభివృద్ధికి నిరంతర కృషి

**ఎంపీటీసీ జాహైద్ మొహియోద్దీన్**



**వాస్తవ నేస్తం,ఇచ్చోడ:** వార్డులలో అభివృద్ధి పనులకు నిరంతరం కృషి చేస్తున్నామని ఎంపీటీసీ జాహైద్ మొహియోద్దీన్ అన్నారు. ఇస్లాంపుర కాలనీలో రూ.5 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలలో అభివృద్ధి పనుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నాయన్నారు. తన హయాంలోనే ఇస్లాం పూర, రంజన్ పూర కాలనీలలో అభివృద్ధి పనులు విరివిగా జరిగాయన్నారు. మునుముందు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చౌహాన్ సునీత, మాజీ ఉపసర్పంచ్ శిరీష్ రెడ్డి, మాజీ ఎంపిటిసి దేవానంద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సయ్యద్ నౌషాద్, కాంగ్రెస్ నాయకులు మెహరాజ్, షఫీ, లతీఫ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక వార్తలు

## సీసీ రోడ్డును పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** 124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ మసీదు వద్ద సీసీ రోడ్ల కొరకు గతంలో పదిహేడు లక్షల రూపాయల నిధులు మంజూరై, ఇప్పుడు నిర్మాణ పనులు పూర్తయిన నూతన సీసీ రోడ్డును డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా అంచుల వద్ద మట్టి వేయాలని, అలాగే మంచిగా క్యూరింగ్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, మల్లేష్, నరసింహులు, నాగరాజు, ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అట్టుకల్ పొంగల్ పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు



**వాస్తవం నేస్తం,కూకట్పల్లి:** కూకట్పల్లి లోని దేవీనగర్ (కేరళ కాలనీ) లో నివాసముంటున్న మలయాళిలు ప్రతి సంవత్సరం ఇదే మాసాన అట్టుకల్ పొంగల్ అనే పండుగను మహిళలు సాంప్రదాయభద్ధంగా నిర్వహిస్తుంటారు, అరటిపండ్లతో బెల్లం, అన్నం, నెయ్యి లతో ప్రసాదమ్ తయారు చేసి, అన్నప్రాసదాలను ప్రతి ఒక్కరు స్వీకరిస్తారు. కూకట్పల్లి పోచమ్మ తల్లి ఆలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ తో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించి, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు దేవీనగర్ వాసులకు, కేరళ ప్రజలందరికి అట్టుకల్ పొంగల్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## మల్లు వెంకటేశ్వర్లు ప్రకృతి మల్లు కుటుంబానికి తీరని లోటు: బీపీ నాయక్



**వాస్తవ నేస్తం,బోనకల్:** ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క సోదరుడు మల్లు వెంకటేశ్వర్లు ఇటీవల మృతి ఆదివారం నిర్వహించిన స్మారక సభలో కాంగ్రెస్ నాయకులు బీపీ నాయక్ పాల్గొని నివాళులు అర్పించారు. మల్లు వెంకటేశ్వర్లు ప్రకృతి మల్లు కుటుంబానికి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రముఖ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ కాళికా హనుమాన్ మందిరంలో జ్యోతిర్లింగ పడిపూజ




**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** సదాశివపేట పట్టణ పరిధిలోని సాగర్ నగర్ హనుమాన్ మందిరంలో ఆదివారం తైలం రమేష్ స్వామి దంపతుల ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం, బిల్వర్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివ స్వాముల భజన ఆటపాటల కీర్తనలద్వారా భక్తులను ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మల్లికార్జున స్వామి, ఆలయ కమిటీ పెద్దలు బుక్ ని అశోక్ సాగర్, అనంత్ కిషన్ సాగర్, శ్రీనివాస సాగర్, నరసింహులు సాగర్, బక్కప్ప సాగర్, కొండల స్వామి, బాలు స్వామి, సత్యం స్వామి,తదితర శివ స్వాముల పాల్గొన్నారు.

# రష్యా ఆర్మీలో ఇండియన్స్



**మాస్కో :** రష్యా ఉక్రెయిన్ మధ్య యుద్ధం దాదాపు మూడేళ్ళుగా కొనసాగుతూనే ఉంది. అటు రష్యా కానీ ఇటు ఉక్రెయిన్ కానీ వెనక్కి తగ్గడం లేదు. రెండు వైపులా ప్రాణ,ఆస్తినష్టాలు వాటిల్లాయి. అయినా ఇప్పట్లో ఈ యుద్ధాన్ని ఆపే ఆలోచనలో లేవు రెండు దేశాలు. ఈ క్రమంలోనే ఓ సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. రష్యాలోని కొంతమంది భారతీయులు రష్యన్ ఆర్మీలో సపోర్ట్ జాబ్స్ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఆ మేరకు ఒప్పందాలు కూడా కుదుర్చుకుంటున్నారని తెలిసింది. అయితే...కొంత మంది భారతీయులను బలవంతంగా రష్యన్ ఆర్మీలోకి పంపుతున్నారన్న వార్తలూ వచ్చాయి. వీటన్నింటిపైనా భారత్ స్పందించింది. రష్యా ఉక్రెయిన్ యుద్ధంలో తలదూర్చొద్దని ఇండియన్స్‌కి సూచనలు చేసింది. అప్రమత్తంగా ఉండాలని తేల్చి చెప్పింది. ఎప్పటికప్పుడు ఈ పరిణామాలను పరిశీలిస్తున్నామని, కొంతమంది భారతీయులు రష్యా తరపున పోరాడుతున్నారన్న విషయం తమకు తెలిసిందని వెల్లడించింది. గత వారమే ఎంఐఎం చీఫ్, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. రష్యాలో కొంతమంది భారతీయులను బలవంతంగా యుద్ధానికి పంపుతున్నారని అన్నారు. వాళ్లలో ముగ్గురు భారతీయుల్ని రక్షించాలంటూ విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌కి విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే భారత్ ఇలా స్పందించింది. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం ముగ్గురు ఇండియన్స్‌ని రష్యా ఆర్మీలో సెక్యూరిటీ హెల్పర్స్‌గా చేర్చుకున్నారు. యూపీ, గుజరాత్, పంజాబ్, జమ్ముకశ్మీర్‌కి చెందిన వీళ్లని ఓ ఏజెంట్ రష్యాకి పంపినట్టు తెలుస్తోంది. వీళ్లలో ఓ బాధితుడి కుటుంబ సభ్యులు అసదుద్దీన్ ఒవైసీని కలిసి విషయమంతా చెప్పారు. అప్పుడే ఇదంతా బయటకు వచ్చింది. వీళ్లను వెనక్కి తీసుకురావడానికి అన్ని విధాలుగా ప్రయత్నం చేయాలంటూ అసదుద్దీన్ ప్రభుత్వాన్ని కోరారు. ఆలస్యమైతే వాళ్ల ప్రాణాలకే ప్రమామదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే రెండు దేశాల మధ్య మూడేళ్లుగా యుద్ధం జరుగుతోంది. ఇన్నాళ్లు గట్టిగానే పోరాడిన ఉక్రెయిన్ ఇప్పుడు సరైన ఆయుధాలు లేక ఇబ్బందులు పడుతోంది. రష్యా సైనికుల ఒత్తిడికి కొన్ని చోట్ల తలొగ్గాల్సి వస్తోంది. రోజూ వేలాది బాంబులతో పరస్పరం దాడులు చేసుకుంటున్నాయి. నార్త్ కొరియా, ఇరాన్ నుంచి భారీ మొత్తంలో ఆయుధాలను దిగుమతి చేసుకుంటోంది రష్యా. టెస్లా అధినేత ఎలన్ మస్క్ రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించలేని స్థితిలో పుతిన్ ఉన్నారని స్పష్టం చేశారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగిస్తే పుతిన్ హత్యకు గురవుతారని మస్క్ చేసిన కామెంట్స్ దుమారం రేపుతున్నాయి. అమెరికా రిపబ్లికన్ సెనేటర్స్‌తో చర్చ జరిగిన సమయంలో ఎలన్ మస్క్ ఇలా మాట్లాడారు. ఉక్రెయిన్‌కి అమెరికా భారీ ఎత్తున సాయం అందించడాన్ని వ్యతిరేకించారు మస్క్. ఉక్రెయిన్‌పై జరుగుతున్న యుద్ధంలో పుతిన్ ఓడిపోయే అవకాశమే లేదని, అనవసరంగా అమెరికా ఉక్రెయిన్‌కి ఆ స్థాయిలో సాయం అందించడం వృథా అని తేల్చి చెప్పారు. ఉక్రెయిన్‌కి అమెరికా సాయం చేయడం వల్ల యుద్ధం పొడిగించినట్టే అవుతుందని స్పష్టం చేశారు.

# పార్వతీపురంలో నువ్వా, నేనా

**విజయనగర్ :** ఉమ్మడి విజయనగరం జిల్లాలోని మరో నియోజకవర్గం పార్వతీపురం. జిల్లాలు విభజన తరువాత ఈ నియోజకవర్గాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా పేరుతో ఏర్పాటు చేశారు. ఈ నియోజకవర్గంలో అత్యధికంగా ఇప్పటి వరకు 17సార్లు ఎన్నికలు జరిగాయి. 18వ ఎన్నికలకు నియోకజవర్గం సిద్ధం అవుతోంది. ఈ నియోజకవర్గంలో 1,93,314 మంది ఓటర్లు ఉండగా, పురుష ఓటర్లు 94,236 మంది ఉన్నారు. మహిళా ఓటర్లు 99,039 మంది ఉన్నారు. ఇప్పటి వరకు జరిగిన 17 ఎన్నికల్లో ఆరుసార్లు టీడీపీ, ఐదుసార్లు కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించగా, గడిచిన ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి విజయాన్ని దక్కించుకున్నారు. పార్వతీపురం నియోజకవర్గం 1952లో ఏర్పాటైంది. ఇప్పటి వరకు సాధారణ, ఉప ఎన్నికలతో కలిపి ఇక్కడ 17సార్లు ఎన్నికలు జరిగాయి. తొలి ఎన్నిక 1952లో జరగ్గా, కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన వీడీవీ దేవ్ తన సమీప ప్రత్యర్థి కేఎల్పీ నుంచి పోటీ చేసిన సీపీ నాయుడిపై 17,981 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1953లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన వీసీ దేవ్ తన సమీప ప్రత్యర్థి కేఎల్పీ నుంచి పోటీ చేసిన సీపీ నాయుడిపై 23,981 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1955లో జరిగిన ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన వీసీ దేవ్ వరుసగా మూడోసారి విజయం దక్కించుకున్నారు. తన సమీప ప్రత్యర్థి కేఎల్పీ నుంచి పోటీ చేసిన సీపీ నాయుడిపై 1391 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1962లో జరిగిన ఎన్నికల్లో వీసీ దేవ్ నలుగోసారి ఇక్కడి నుంచి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన పీఎల్ నాయుడిపై 7437 ఓట్ల తేడాతో విజయాన్న దక్కించుకున్నారు. 1967లో జరిగిన ఎన్నికల్లో స్వతంత్ర పార్టీ నుంచి పోటీ చేసిన ఎంవీ నాయుడు ఇక్కడ విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన సీపీ నాయుడుపై 6906 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1972లో జరిగిన ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన సీపీ నాయుడి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన ఎంవీ నాయుడిపై 10,570 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 1978లో జరిగిన ఎన్నికల్లో జనతా పార్టీ నుంచి పోటీ చేసిన సీపీ నాయుడు విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన వి కృష్ణమూర్తి నాయుడుపై 14,283 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1983లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసిన ఎంవీ నాయుడు ఇక్కడి నుంచి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన డి పరశురామ్‌పై 9738 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 1985లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసిన ఎంవీ నాయుడు రెండోసారి విజయం సాధిచంఆరు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన డి పరశురామ్‌పై 16,002 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1989లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసిన ఎర్రా కృష్ణమూర్తి ఇక్కడ విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన ఎ శివున్నాయుడిపై 2689 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 1994లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసిన ఎర్రా కృష్ణమూర్తి మరోసారి విజయం సాధిచంఆరు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన ఎం శివున్నాయుడుపై 9980 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 1997లో జరిగిన ఉప ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసిన ఎర్రా అన్నపూర్ణమ్మ ఇక్కడ విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన ఎం శివున్నాయుడిపై 635 ఓట్ల తేడాతో విజయం దక్కించుకున్నారు. 1999లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన ఎం శివున్నాయుడు విజయం సాధిచంఆరు. తన సమీప ప్రత్యర్థి టీడీపీ నుంచి పోటీ చేసిన డి ప్రతిమాదేవిపై 13,967 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2004లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన ఎస్ విజయరామరాజు విజయం సాధించారు. టీడీపీ నుంచి పోటీ చేసిన డి జగదీశ్వరరావుపై 1796 ఓట్ల తేడాతో గెలుపొందారు. 2009లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన సవరపు జయమణి ఇక్కడ విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి టీడీపీ నుంచి పోటీ చేసిన బొబ్బిలి చిరంజీవులుపై 2718 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 2014 ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసి బొబ్బిలి చిరంజీవులు గెలుపొందారు. తన సమీప ప్రత్యర్థి వైసీపీ నుంచి పోటీచేసిన జెమ్మాన ప్రసన్నకుమార్‌పై 6929 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఏ జోగారావు విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి టీడీపీ నుంచి పోటీ చేసిన బొబ్బిలి చిరంజీవులుపై 24,199 ఓట్ల తేడాతో గెలుపొందారు. రానున్న ఎన్నికలను ఇక్కడ విజయం కోసం అధికార, ప్రతిపక్షాలు హోరాహోరీగా పోరాడుతున్నాయి. టీడీపీ నుంచి బొబ్బిలి చిరంజీవులు పోటీకి సిద్ధపడుతుండగా, వైసీపీ నుంచి సిటింగ్ ఎమ్మెల్యేతోపాటు మరో ఇద్దరు ప్రయత్నాలు సాగిస్తున్నారు.

# టీడీపీలో గూటికి ఘట్టమనేని శేషగిరిరావు

**విజయవాడ :** తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పెనమలూరు నుంచి బరిలో దిగేందుకు సినీ నటుడు, దివంగత సూపర్ స్టార్ కృష్ణ సోదరుడు ఘట్టమనేని ఆదిశేషగిరిరావు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ మేరకు ఆయన తన మనసులోని మాటను తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు వద్ద బయటపెట్టినట్టు చెబుతున్నారు. 2019 ఎన్నికలకు కొది రోజులు ముందు ఆయన వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆ తరువాత నుంచి తెలుగుదేశం పార్టీలో యాక్టివ్‌గా ఉంటున్నారు. చంద్రబాబు అరెస్ట్ అయిన తరువాత సినీ పరిశ్రమ నుంచి ఆయనే తొలుత స్పందించారు. చంద్రబాబు అరెస్ట్‌ను తీవ్రంగా ఖండించారు. మృదుస్వభావిగా పేరున్న ఆయనను ఇక్కడి నుంచి బరిలోకి దించితే రాష్ట్ర వ్యాప్తంగా కృష్ణ, మహేష్‌బాబు అభిమానులు తెలుగుదేశం పార్టీకి పని చేసే అవకాశముందని ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నారు. ఘట్టమనేని ఆదిశేషగిరిరావు ప్రతిపాదనపై తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు సానుకూలంగా ఉన్నట్టు చెబుతున్నారు. ప్రస్తుతం పెనమలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఉన్నారు. ఈయన పోటీ చేసేందుకు ఇప్పటికే రంగం సిద్ధం చేసుకున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటనలు సాగిస్తున్నారు. అదే సమయంలో మైలవరం మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి దేవి ఉమామహేశ్వరరావు ఇక్కడి నుంచి పోటీ చేస్తారన్న ప్రచారం జరుగుతోంది. మైలవరం సిటింగ్ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తెలుగుదేశం పార్టీలో చేరేందుకు దాదాపు రంగం సిద్ధమైంది. ఇప్పటికే ఆయన టీడీపీ పెద్దలతో చర్చించినట్టు చెబుతున్నారు. సిటింగ్ స్థానాన్ని కేటాయిస్తేనే పార్టీలో చేరతానన్న షరతుతోనే ఆయన చేరుతున్నట్టు చెబుతున్నారు. ఈ క్రమంలోనే ఇన్‌చార్జ్‌గా ఉన్న బోడె ప్రసాద్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్లు ఒక పక్క వినిపిస్తుండగా, తాజాగా ఘట్టమనేని శేషగిరిరావు పేరు తెరపైకి వచ్చింది. వీరిలో ఎవరికి సీటు దక్కుతుందన్నది ఆసక్తిగా మారింది. ఇక్కడ ఘట్టమనేని సీటు కేటాయించిన మిగిలిన ఇద్దరికి మరోచోట సీటు కల్పించాల్సిన పరిస్థితి తెలుగుదేశం పార్టీ అధినేతకు ఏర్పడింది. ఇద్దరూ తెలుగుదేశం పార్టీలో సీనియర్ నేతలు, అంతకుమించి పార్టీకి, చంద్రబాబుకు వీరవిధేయులు. ఈ నేపథ్యంలో వీరిని పక్కపెటట్టే సాహసం కూడా చంద్రబాబు చేయకపోవచ్చు. ఈ తరుణంలో ఇక్కడి సీటు కేటాయింపు అన్నది ఆసక్తికరంగా మారింది. ఎన్టీఆర్ జిల్లాలోని పెనమలూరు నియోజకవర్గం నుంచి బోడె ప్రసాద్ గతంలో ఎమ్మెల్యేగా గెలిచారు. సీనియర్ నేతగా ఆయనకు ఇక్కడ అనేక పరిచయాలు, క్షేత్రస్థాయిలో మంచి పేరు ఉంది. మళ్లీ పోటీ చేస్తానన్న ఉద్దేశంతో గడిచిన ఐదేళ్ల నుంచి ప్రజల్లో ఉంటూనే వస్తున్నారు. ఈ తరుణంలో సీటు దక్కకపోతే ఆయన నిర్ణయం ఎలా ఉంటుందన్నది కూడా ఆసక్తిగా మారింది. ఇప్పటికీ ఆయన తనకే టికెట్ లభిస్తుందని చెబుతూ వస్తున్నారు. కానీ, తెలుగుదేశం పార్టీ లెక్కలే వేరేలా ఉన్నట్టు చెబుతున్నారు. ఈ తరుణంలో పార్టీ తీసుకునే నిర్ణయానికి బోడె కట్టుబడి ఉంటారా..? లేక మరేదైనా నిర్ణయం తీసుకుంటారా..? అన్నది ఆసక్తిగా మారింది. వేరే చోట టికెట్ కేటాయించే పరిస్థితి ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో లేదని చెబుతున్నారు. ఎందుకంటే పొత్తులో భాగంగా అనేక సీట్లను టీడీపీ కోల్పోతుంది. చాలా చోట్ల సీనియర్ నేతలకు అవకాశం దక్కడం లేదు. వారికి సీట్లను కేటాయించాల్సి ఉంది. ఈ తరుణంలో పెనమలూరు సీటును శేషగిరిరావుకు కేటాయిస్తారా..? లేదా..? అన్నది ఆసక్తికరంగా మారింది.

# ఎల్ఐసీ పాలసీ గడువు తీరిపోయిందా.. అయితే క్లెయిమ్ చేసుకోండిలా..




**న్యూఢిల్లీ :** ఒక్కసారి మీ ఎల్ఐసీ పాలసీ గడువు తీరిపోతే.. మెచ్యూరిటీ నగదు మొత్తాన్ని తీసుకోవాల్సి ఉంటుంది. అయితే కస్టమర్లు ఇందుకోసం క్లెయిమ్ చేసుకోవాలి. ఆన్లైన్లోనూ ఈ మెచ్యూరిటీ క్లెయిమ్ను దాఖలు చేయవచ్చు. ఎల్ఐసీ అధికారిక వెబ్సైట్ ద్వారా ఇందుకు వీలున్నది.

**పాలసీదారులు ఏం చేయాలి?**

ముందుగా పాలసీదారులు తమ బ్యాంక్ వివరాలను అప్డేట్ చేసుకోవాల్సిందిగా ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) ఆఫ్ ఇండియా సూచిస్తున్నది. అలాగే పాలసీ సొమ్మును పొందేందుకు కేవైసీ (నో యువర్ కస్టమర్)ని కూడా దాఖలు చేయాల్సి ఉంటుంది.

**ఎండోమెంట్ మెచ్యూరిటీ క్లెయిమ్స్**

ఎండోమెంట్ పాలసీల్లో గడువు తీరిన తర్వాతే చెల్లింపులు జరుగుతాయి. ఈ మేరకు పాలసీ వ్యవధి పూర్తవడానికి కనీసం రెండు నెలల ముందైనా సంస్థ తమ కస్టమర్లను అలర్ట్ చేస్తుంది. కావాల్సిన పత్రాలను సమర్పిస్తే లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమవుతుంది. పూర్తయిన డిశ్చార్జీ ఫామ్, పాలసీ డాక్యుమెంట్, నెఫ్ట్ ఫామ్, కేవైసీ వంటివి అవసరం.

**ఒమనీ-బ్యాక్ పాలసీల్లో..**

రూ.5 లక్షలదాకా మొత్తా ల చెల్లింపులకు పాలసీ డాక్యుమెంట్తో పనిలేదు. జీవన్ ఆనంద్ ప్లాన్ కింద రూ.2 లక్షల వరకు కూడా పాలసీ బాండ్ల అవసరం లేదు. ఈ రకమైన పాలసీల్లో పాలసీ వ్యవధి మొత్తంగా నగదు భరోసా ఉంటుంది. కాలానుగుణ చెల్లింపులుంటాయి.

**డెత్ క్లెయిమ్లు**


బకాయిల్లేకుండా ప్రీమియంలు చెల్లించాల్సి ఉంటుంది. పాలసీ వ్యవధిలోనే మరణం సంభవించాలి. అలాగే క్లెయిమ్ ఫామ్ ఏలో క్లెయిమ్ చేస్తున్నవారు మృతుల వివరాలన్నింటినీ పేర్కొనాలి. డెత్ సర్టిఫికెట్ను సమర్పించాలి. ఒరిజినల్ పాలసీ డాక్యుమెంట్ ఉండాలి. ఒకవేళ పాలసీదారుని వయసు పేర్కొనకపోతే ఏజ్ సర్టిఫికెట్ అవసరం. రిస్క్ లేదా పాలసీ పునరుద్ధరణ జరిగిన మూడేండ్లలోపు మరణం సంభవిస్తే.. క్లెయిమ్ ఫామ్ బీ అవసరం. ఇందులో పాలసీదారుడు చనిపోయిన చివరి రోజుల్లో వారికి సేవలందించిన వారి ద్వారా మెడికల్ అటెండెంట్స్ సర్టిఫికెట్ను ఇవ్వాలి. దవాఖానలో చికిత్స తీసుకుంటే క్లెయిమ్ ఫామ్ బీ1 అవసరం. ఆఖరి రోజుల్లో చికిత్సను అందించిన వైద్యుడిచే క్లెయిమ్ ఫామ్ బీ2ను తీసుకోవాలి. తెలిసినవారిచే గుర్తింపు, అంత్యక్రియలకు సంబంధించి క్లెయిమ్ ఫామ్ సీని ఇవ్వాల్సి ఉంటుంది. చనిపోయిన పాలసీదారుడు ఉద్యోగి అయితే వారి సంస్థ చేత క్లెయిమ్ ఫామ్ ఈని ఇప్పించాలి.

## ఉబర్తో కలిసి పనిచేస్తాం: అదానీ



**న్యూఢిల్లీ :** గౌతమ్ అదానీ.. శనివారం ఉబర్ సీఈవో దారా ఖోస్రోవ్షాహితో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. భారత పర్యటనలో ఉన్న ఆయనను అదానీ కలుసుకోవడం ప్రాధాన్యం సంతరించుకున్నది. దీంతో భవిష్యత్తులో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్టు సంకేతాలిచ్చారు. 'భారత్లో ఉబర్ విస్తరణకోసం ఆయన తీసుకుంటున్న చర్యలు స్ఫూర్తిదాయకం. ప్రత్యేకంగా దేశీయ డ్రైవర్ల గౌరవాన్ని పెంచడం ఆయన నిబద్ధతకు నిదర్శనం. భవిష్యత్తులో ఆయ నతో పనిచేయడానికి ఆసక్తిగా ఉన్నాను' అని గౌతమ్ అదానీ తన ఎక్స్లో పోస్ట్చేశారు. రేవుల నుంచి ఎనర్జీ వరకు సేవలు అందిస్తున్న అదానీతో సమావేశం కావడం చాలా సంతోషంగా ఉన్నదని, ముఖ్యంగా మొబిలిటీ సేవలు అందించడానికి తీసుకుంటున్న చర్యలను దారా అభినందించారు. అయితే దారాతో ఉన్న ఫొటోను పోస్ట్ చేసిన అదానీ.. ఎక్కడ కలిసిన విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ఈ వారం మొదట్లో భారత పర్యటనకు వచ్చిన దారా.. ఒపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్(ఓఎన్డీసీ)తో ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. కాగా, వచ్చే పదేండ్లకాలంలో అదానీ గ్రూపు 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టబోతున్నట్టు ప్రకటించింది.

## మూడేండ్లలో 175 కోట్లు పెట్టుబడి పెట్టనున్న హెల్త్ ఆన్ అజ్




**హైదరాబాద్ :** ప్రముఖ హెల్త్కేర్ సేవల సంస్థ హెల్త్ ఆన్ అజ్ భారీ విస్తరణ ప్రణాళికను ప్రకటించింది. వచ్చే ఆరు నెలల్లో విజయవాడ, తిరుపతితోపాటు బెంగళూరులలో మూడు కేంద్రాలను నెలకొల్పాలనుకుంటున్నట్లు కంపెనీ చైర్మన్ ఎల్ రమేశ్ తెలిపారు. హైదరాబాద్లో మరో రెండు, బెంగళూరు సెంటర్ కలుపుకొని మొత్తం ఏడు కేంద్రాల్లో 125 పడకలకు విస్తరించాలని చూస్తున్నది. రూ.150-175 కోట్ల పెట్టుబడి పెట్టనున్నారు.

# ఎఫ్డీలపై వడ్డీలను పెంచిన హెచ్డీఎఫ్సీ, ఐసీఐసీఐ.. ఎంతంటే?

**న్యూఢిల్లీ :** ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ దిగ్గజాలు డిపాజిట్దారులకు శుభవార్తను అందించాయి. డిపాజిట్లపై వడ్డీరేట్లను అర శాతం వరకు పెంచుతున్నట్లు హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్లు ప్రకటించాయి. రూ.2 కోట్ల లోపు టర్మ్ డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లకు 7.75 శాతం వడ్డీని ఆఫర్ చేస్తున్న ఐసీఐసీఐ బ్యాంక్..సాదారణ డిపాజిట్లకు 7.2 శాతం వరకు చెల్లిస్తున్నది. ంంంంంఏడాది కాలపరిమితి కలిగిన డిపాజిట్లపై వడ్డీని 6 శాతం నుంచి 6.50 శాతానికి పెంచిన బ్యాంక్, రెండేండ్ల నుంచి ఐదేండ్లలోపు డిపాజిట్లపై 7 శాతం నుంచి 7.50 శాతానికి సవరించింది. అలాగే ఐదేండ్ల నుంచి పదేండ్ల డిపాజిట్లపై రేటుని 6.90 శాతం నుంచి 7.50 శాతానికి పెంచింది. మరోవైపు, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ తన డిపాజిట్లపై రేట్లను పావు శాతం సవరించింది. ఏడు రోజుల నుంచి 10 ఏండ్ల లోపు డిపాజిట్లపై వడ్డీరేట 3.5 శాతం నుంచి 7.75 శాతం లోపు చెల్లించనున్నది.




# రోహిత్ ఖాతాలో మరో ఘనత

స్పోర్ట్స్

టీమిండియా సారథి రోహిత్ శర్మ టెస్టులలో మరో రెండు రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. ఇంగ్లండ్తో రాంచీ వేదికగా జరుగుతున్న టెస్టు సిరీస్లో భాగంగా నాలుగో ఇన్నింగ్స్లో బ్యాటింగ్కు వచ్చిన హిట్మ్యాన్.. 27 బంతుల్లోనే 24 పరుగులు పూర్తిచేసి నాటౌట్గా నిలిచాడు. తద్వారా టెస్టులలో అతడు 4 వేల పరుగుల మైలురాయిని చేరాడు. అంతేగాక అంతడు ఇంగ్లండ్పై వెయ్యి పరుగులను పూర్తిచేసుకున్నాడు. టెస్టులలో నాలుగు వేల పరుగులు పూర్తిచేసుకున్న రోహిత్.. వన్డేలలో 10 వేల పరుగుల (10,709) మైలురాయిని దాటగా టీ20లలో విరాట్ కోహ్లీ తర్వాత రెండో అత్యధిక పరుగులు (3,974) చేసిన ఆటగాడిగా ఉన్నాడు. కాగా భారత్లో టెస్టులలో నాలుగు వేల పరుగులు పూర్తిచేసిన 17వ బ్యాటర్గా రోహిత్ నిలిచాడు. ఈ జాబితాలో తొలి మూడు స్థానాల్లో సచిన్ (15,921), ద్రావిడ్ (13,265), సునీల్ గవాస్కర్ (10,122) ఉన్నారు. కోహ్లీ నాలుగో స్థానంలో (8,848) ఉన్నాడు. అయిఇతే యాక్టివ్ ప్లేయర్లలో మాత్రం కోహ్లీ, పుజారా (7,195), రహానే (5,077) తర్వాత రోహిత్ ఉన్నాడు. ఇంగ్లండ్పై టెస్టులలో వెయ్యి పరుగులు పూర్తిచేసిన 15వ భారత భ్యాటర్ రోహిత్ శర్మ. ఈ జాబితాలో సచిన్, గవాస్కర్, కోహ్లీ, అజారుద్దీన్, ద్రావిడ్, గుండప్పా విశ్వనాథ్, పుజారా, వెంగ్సర్కార్, కపిల్దేవ్, మంజ్రేకర్, ధోనీ, అశ్విన్, జడేజాలు ఉన్నారు.



# తిప్పేసిన అశ్విన్, కుల్దీప్..

రాంచీ టెస్టులో ఆల్రౌండ్ షోతో అదరగొడుతున్న టీమిండియా సిరీస్ విజయానికి చేరువైంది. రెండో ఇన్నింగ్స్లో ఇంగ్లండ్ను తక్కువకే ఆలౌట్ చేసిన భారత్ ఆ తర్వాత ధాటిగా ఆడింది. ఓపెనర్లు రోహిత్ శర్మ(24 నాటౌట్), యశస్వీ జైస్వాల్(16 నాటౌట్)లు ధనాధన్ ఆడారు. ఎడాపెడా బౌండరీలో బాది 8 ఓవర్లలోనే 40 పరుగులు పిండుకున్నారు. దాంతో, భారత జట్టు మూడో రోజు ఇంగ్లండ్ పై చేయి సాధించింది. రోహిత్ సేన సిరీస్ను ఒడిసి పట్టేందుకు నాలుగో రోజు 152 పరుగులు కావాలంతే. అయితే.. స్పిన్కు అనుకూలిస్తున్న పిచ్పై మనోళ్లు చిన్న టార్గెట్ను ఛేదిస్తారా? లేకపోతే చేతులెత్తేస్తారా? అనేది చూడాలి. తొలి రోజు నుంచి ఆధిపత్యం చేతులు మారిన టెస్టులో టీమిండియా పట్టుబిగించింది. యశస్వీ జైస్వాల్(), ధ్రువ్ జురెల్ పోరాటంతో 307 రన్స్ కొట్టిన భారత్ ఆ తర్వాత ఇంగ్లండ్ పని పట్టింది. సీనియర్ స్పిన్నర్లు అశ్విన్, కుల్దీప్ యాదవ్లు విజృంభించడంతో ఇంగ్లండ్ జట్టును 145 పరగులకే ఆలౌట్ చేసింది. అనంతరం 192 పరుగుల ఛేదనలో టీమిండియాకు ఓపెనర్లు రోహిత్, యశస్వీ శుభారంభం ఇచ్చారు. వీళ్లిద్దరూ దంచికొట్టడంతో భారత్ విజయానికి మరింత చేరువైంది.

**టీ తర్వాత క్యూ..**

భారత్ను 307కే కట్టడి చేసిన ఇంగ్లండ్కు ఆ సంతోషం ఎంతో సేపు నిలవలేదు. రెండో ఇన్నింగ్స్ను ధాటిగా ఆరంభించినా.. ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తన మాయాజాలంంతో వరుస బంతుల్లో ఓపెనర్ బెన్ డకెట్(10)ఓలీ పోప్(0)ను ఎల్బీగా వెనక్కి పంపి ఇంగ్లండ్ను ఒత్తిడిలోకి నెట్టాడు. 19 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన జట్టును తొలి ఇన్నింగ్స్ సెంచరీ హీరో జో రూట్(11, జాక్ క్రాలే(60) ఆదుకునే ప్రయత్నం చేశారు. కానీ, రూట్ను ఎల్బీగా ఔట్ చేసిన అశ్విన్ ఇంగ్లండ్ కోలుకోలేని దెబ్బ తీశాడు. ఓ వైపు వికెట్లు పడుతుఎన్నా.. ఓపెనర్ క్రాలే బజ్ జడేజా బౌలింగ్లో సింగిల్ తీసి సుదీర్ఘ ఫార్మాట్లో 13వ అర్ధ శతకం నమోదు చేశాడు. ఆ సమయంలో బంతి అందుకున్న కుల్దీప్ క్రాలే, బెయిర్స్టో(30), బెన్ స్టోక్స్(4)లను వెనక్కి పంపి ఇంగ్లండ్ పతనాన్ని శాసించాడు.



**జురెల్ ఖతర్నాక్ ఇన్నింగ్స్**

రాంచీ టెస్టులో కుర్రాడు ధ్రువ్ జురెల్ (%ఇష్ట్రతీబజ జీబతీవశ్రీ%) ఖతర్నాక్ ఇన్నింగ్స్ ఆడాడు. అరంగేట్రం టెస్టులో 4 పరుగుల తేడాతో హాఫ్ సెంచరీ చేజార్చుకున్న అతడు ఇప్పుడు 10 పరుగుల తేడాతో సెంచరీ మిస్ అయ్యాడు. అయితేనేమి చిరస్మరణీయ ఇన్నింగ్స్తో దిగ్గజాల ప్రశంసలు అందుకున్నాడు. ఇంగ్లండ్ స్పిన్నర్ బషీర్ ధాటికి ఒకదశలో 117 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయి ఆలౌట్ ప్రమాదంలో పడిన టీమిండియాను జురెల్ ఆదుకున్నాడు.


## ఫీల్డింగ్ చేస్తుండగా గాయం.. పాకిస్థాన్ సూపర్ లీగ్కు దూరమైన స్టార్ పేసర్



లపొట్టి ప్రపంచకప్ ముందు పాకిస్థాన్ జట్టుకు ఊహించిన షాక్. ఆ జట్టు స్టార్ పేసర్ హ్యారిస్ రవుఫ్ మరోసారి గాయపడ్డాడు. దాంతో, స్వదేశంలో జరుగుతున్న పాకిస్థాన్ ప్రీమియర్ లీగ్ సీజన్కు పూర్తిగా దూరమయ్యాడు. లాహోర్ క్యాలండర్స్కు ప్రాతినిధ్యం వహిస్తున్న రవుఫ్.. ఫిబ్రవరి 23న కరాచీ కింగ్స్తో జరిగిన మ్యాచ్లో ఫీల్డింగ్ చేస్తూ గాయపడ్డాడు. స్కానింగ్ అనంతరం అతడి భుజం ఎముక కొంచెం పక్కకు జరిగినట్టు వైద్యులు గుర్తించారు. ఈ స్పీడ్స్టర్ కోలుకునేందుకు 6 వారాలు పడుతుందని చెప్పారు. 'కరాచీ కింగ్స్తో మ్యాచ్ అనంతరం రవుఫ్కి ఎంఆర్ఐ పరీక్షలు చేయించాం. అతడి భుజం ఎముక పక్కకు జరిగినట్టు వైద్యులు తెలపారు. దాంతో, అతడు పీఎస్ఎల్ 2024 సీజన్కు దూరం కానున్నాడు' అని లాహోర్ మేనేజ్మెంట్ ఓ ప్రకటన విడుదల చేసింది. మరో నాలుగు నెలల్లో టీ 20 వరల్డ్ కప్ ఉన్నందున ఆలోపు రవుఫ్ ఫిట్నెస్ సాధిస్తాడా? లేదా? అని పాక్ జట్టు కలవరపడుతోంది. ప్రధాన పేసర్ అయిన రవుఫ్ దూరం కావడం షాహిద్ అఫ్రిది సారథ్యంలోని లాహోర్కు గట్టి షాక్ తగిలినట్టైంది. ఈ సీజన్లో నిరాశపరిచిన రవుఫ్ నాలుగు మ్యాచుల్లో 9.42 ఎకానమీతో రెండే వికెట్లు పడగొట్టాడు. ఈ మధ్య హ్యారిస్ రవుఫ్ తరచూ వార్తల్లో నిలుస్తున్నాడు. నిరుడు బిగ్బాష్ లీ(%దీదీూ% 2023)గ్లో ఆడడం కోసం ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్ నుంచి వైదొలిగాడు. దాంతో, ఆగ్రహించిన పాక్ క్రికెట్ బోర్డు అతడు సెంట్రల్ కాంట్రాక్ట్ను రద్దు చేసింది.

# అడవి కాచిన వెన్నెల.. ఈ మడోన్నా

అన్నీ ఉన్నా ఇసుమంత అదృష్టం కరువై సినిమా అవసరాలు దక్కించుకోలేని కథానాయికలు చాలామందే ఉంటారు. ఆ కోవకు చెందిన నటీమణే మలయాళ ముద్దుగుమ్మ మడోన్నాసెబాస్టియన్ అభినయం, అందం, గ్లామర్‌తో పాటు సింగర్ కూడా అయిన ఈ నటి అప్పుడెప్పుడో 2015లో వచ్చిన ప్రేమం చిత్రం ద్వారా సినిమాల్లోకి అడుగుపెట్టిన ఈ చిన్నది అదే సినిమాతో తెలుగులోను ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత తెలుగులో నాని నటించిన శ్యామ్ సింగరాయ్ చిత్రంలో ఆద్వకేట్ పాత్రలో కనిపించగా ఇప్పుడు డీజే టిల్లు 2 సినిమాలో ఓ ప్రధాన పాత్రలో నటిస్తోంది. సినిమాల్లోకి వచ్చి దాదాపు దశాబ్దం కావస్తున్నా ఈ అమ్మడు ఇప్పటివరకు నటించింది కేవలం 15 సినిమాలే అంటే ఆమె కేరీర్ ఎంత నత్తనడకన సాగుతుందో ఇట్టే అర్ధమవుతుంది. ఇప్పటి వరకు తెలుగులో మూడంటే మూడు చిత్రాలు మాత్రమే చేసిన మడోన్నా సెబాస్టియన్ ఎక్కువగా మలయాళ, తమిళ చిత్రాల్లో నటిస్తున్నప్పటికీ అవేవీ తన కెరీర్‌కు ఉపయోగ పడటం లేదు. సోషల్‌మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ సుందరి తరుచూ తన ఫొటో షూట్లతో కుర్రకారును నిద్రకు కూడా కరువు చేస్తోంది. ఈక్రమంలో తాజాగా దిగిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో బాగా వైరల్‌గా మారాయి. ఇటీవల తమిళంలో వచ్చిన లియో సినిమాలో విజయ్‌తో కలిసి ఎలిసా దాస్‌గా చేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నా.. అవకాశాలు మాత్రం అంతగా తలుపు తట్టడం లేదు. ప్రస్తుతం ఒక్క సినిమా కూడా తన చేతిలో లేక పోవడం అందుకు ఉదాహారణ. అందానికి అందం, అంతకుమించి అభినయ కౌషలం ఉన్న మడోన్నాసెబాస్టియన్ ఇకనైనా అడవి కాచిన వెన్నెల లాంటి ఈ పరిస్థితి నుంచి బయటపడి అవకాశాలు దండిగా వచ్చి మంచి పేరు సంపాదించుకోవాలని అశిద్దాం.



## నన్ను మిస్ అవుతున్నారని తెలుసు.. అందుకే వాటితో అలరిస్తా!

నేషనల్ క్రష్ రష్మిక మంచి ఫామ్‌లో ఉంది. వరుస విజయాలతో దూసుకెళ్తున్న ఈ బ్యూటీ. తెలుగు, తమిళ, హిందీ చిత్రాలతో బిజీగా ఉంది. ఇటీవల 'యానిమల్' ఎచిత్రంతో భారీ విజయాన్ని అందుకున్న ఆమె ఆ చిత్రానికి సంబంధించిన ఏ సక్సెస్ పార్టీలోనూ కనిపించలేదు. సినిమా సక్సెస్‌ను ఆస్వాదించలేదు. ప్రస్తుతం దీనిపై చర్చ నడుస్తోంది. రష్మిక ఈ సినిమా ఇంటర్వ్యూలు, ప్రమోషన్ ఈవెంట్స్, సక్సెస్ పార్టీల్లో ఎందుకు పాల్గొనలేదు అంటూ నెటిజన్లు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. దీనిపై రష్మిక సోషల్ మీడియా వేదికగా స్పందించారు. తాజాగా ఆమె నటిస్తున్న సినిమా సెట్స్‌లో దిగిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసి 'యానిమల్' సక్సెస్‌ను తానెందుకు ఆస్వాదించలేకపోయిందో చెప్పుకొచ్చింది. "యానిమల్ టీమ్ అందించిన భారీ చిత్రాన్ని ప్రేక్షకులు ఎంతగానో ఆదరించి అతి విజయం అందించారు. మా టీమ్‌పై ప్రశంసలు కురిపించారు. ఆ విజయాన్ని ఎంజాయ్ చేయడానికి నేను కూడా కొంత సమయం కేటాయించాలనుకున్నా. కానీ, 'యానిమల్' విడుదలైన మరుసటి రోజే మరో సినిమా చిత్రీకరణతో బిజీ అయ్యా. నాకు పని పట్ల ఎంత నిబద్ధత ఉందో అర్థం చేసుకోండి(నవ్వుతూ). ఈ సినిమా ప్రమోషన్స్ , విజయోత్సవ వేడుకల్లోనూ పాల్గొనలేకపోయా. ప్రతిష్ఠాత్మక చిత్రాల షూటింగ్స్ కోసం రాత్రుళ్లు కూడా ప్రయాణాలు చేయాల్సి వస్తోంది. మీరు నన్ను మిస్ అవుతున్నారని నాకు తెలుసు. ఆ లోటును నేను నటిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ భర్తీ చేస్తాయని భావిస్తున్నా. అవి మిమ్మల్ని విశేషంగా అలరిస్తాయి. మీరు వాటిని చూస్తూ ఎంజాయ్ చేసే క్షణాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. అన్నింటికీ మించి మీ ప్రేమే నాకు సంతోషాన్ని ఇస్తుంది" అని ఇనస్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. రష్మిక షేర్ చేసిన ఫొటోల్లో ఆమె ఫేస్ పూర్తిగా కనిపించలేదు. ముఖానికి అడ్డుగా ఫోన్ పెట్టారు. తన కొత్త సినిమాలోని పాత్ర కోసం ఇలా రెడీ అయ్యాయని అందుకే ఫుల్ ఫేస్ చూపించలేకపోతున్నానని అన్నారామె. 'చిత్ర బృందం అధికారికంగా ప్రకటించనిదే లుక్ బయటపెట్టడం కరెక్ట్ కాదు. షూటింగ్ చక్కగా జరుగుతోందని' పేర్కొన్నారు. అయితే అది ఏ చిత్రానికి సంబంధించినదో చెప్పలేదు. ప్రస్తుతం 'పుష్ప 2', 'రెయిన్ బో', 'ది గర్ల్‌ఫ్రెండ్', ఛావా'





# వామ్మో.. ఊర్వశి రౌతేలా బర్త్ డే..

**24 క్యారెట్ల గోల్డ్ కేక్ గిఫ్ట్! ఎన్ని కోట్లంటే**

బాలీవుడ్ ముద్దుగుమ్మ, ఫేమస్ మోడల్ ఊర్వశి రౌతేలా మరోసారి వార్తల్లో నిలిచింది. అడపాదడపా సినిమాలలో నటిస్తూ ఎక్కువగా ప్రైవేటు కార్యక్రమాలు ,ఈవెంట్‌లతో సందడి చేసే ఈ ముద్దుగుమ్మ గతంలో ఓ క్రికెట్ స్టేడియంలో ఫోన్ పొగొట్టుకుని వార్తల్లోకెక్కగా చాలా రోజులు సోషల్ మీడియాల్లో ట్రెండింగ్‌లో కొనసాగింది. తాజాగా ఈ అమ్మడు మరోసారి దేశ ప్రజలంతా షాక్ అయి నోరెళ్ల బెట్టేలా చేస్తూ వార్తల్లోకెక్కి రచ్చ చేస్తోంది. సినిమాల కన్నా ఎక్కువగా ప్రైవేటు వీడియో సాంగ్స్ ద్వారా దేశ వ్యాప్తంగా భారీగా ఫాలోవర్స్‌ను సంపాదించుకున్న ఊర్వశి మొదటిసారిగా 2014లో ప్రముఖ పాప్ సింగర్ యోయో హనీ సింగ్ లవ్ డోస్ అల్బమ్‌తో వెలుగులోకి వచ్చింది. ఆ తర్వాత వరుసగా ఒకదాని తర్వాత ఒకటి ప్రైవేట్ వీడియో సాంగ్స్‌తో యూత్‌లో ఎనలేని క్రేజ్‌ను తెచ్చుకుంది. ఈ క్రమంలోనే వరుస ఫోటోషూట్లు, క్యాలెండర్ మేకింగ్ ఈవెంట్లతో ఇండియాలో టాప్ మోడల్‌గా పేరు తెచ్చుకోవడమే గాక హయ్యస్టె పెయిడ్ మోడల్‌గా అగ్ర స్థానంలో నిలిచింది. ఇదిలాఉండగా ఈ అమ్మడు మరోసారి యో యో హనీ సింగ్ తో కలిసి లవ్‌డోస్ 2 లో భాగంగా విగ్రియన్ హీరన్ సాంగ్ లో నటిస్తుండగా దీని చిత్రీకరణ దుబాయ్‌లో జరుగుతుంది. ఈక్రమంలో ఫిబ్రవరి 25న ఊర్వశి 30వ జన్మదినం కావడంతో ఆ వీడియో షూటింగ్ స్పాట్‌లోనే మేకర్స్ ఊర్వశి బర్త్‌డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఇందుకోసం స్టార్ పాప్ సింగర్ యోయో హనీ సింగ్ రూ.3 కోట్ల విలువైన 24 క్యారెట్స్ గోల్డ్ కేక్‌ను గిఫ్ట్‌గా తెప్పించి యూనిట్ సమక్షంలో కట్ చేయించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో బాగా వైరల్ అయ్యాయి. అయితే ఊర్వశి రౌతేలా ఒండేళ్లుగా వాల్తేరు వీరయ్య, ఏజెంట్, బ్రో, స్కంద



# అలా.. మహేష్‌బాబును ఇంటర్వ్యూ చేశా!

అవంతిక వందనప అచ్చ తెలుగమ్మాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో బాగా ట్రెండింగ్‌లో ఉన్న పేరు. 'బ్రహ్మోత్సవం'తో బాలనటిగా తెరంగేట్రం చేసి... 'స్పిన్'తో ఏకంగా హాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం అక్కడ హాట్ ఫేవరేట్‌గా దూసుకెళ్తోంది. తాజాగా 'మీన్ గర్ల్స్'లో మెరిసిన ఈ చిన్నదాని కబుర్లివి. నేను పుట్టి పెరిగింది కాలిఫోర్నియాలో. నా పదో యేటా ఓ ఛానెల్ నిర్వహించిన 'డ్యాన్స్ ఇండియా డ్యాన్స్ లిటిల్ మాస్టర్స్' (నార్త్ అమెరికన్ ఎడిషన్) షో కోసం ఇండియాకు వచ్చి, ఆ పోటీలో రన్నరప్‌గా నిలిచా. దాంతో 'బ్రహ్మోత్సవం'లో అవకాశం వచ్చింది. ఆ తర్వాత వరుసగా 'ప్రేమమ్', 'రారండోయ్ వేడుక చూద్దాం', 'అజ్ఞాతవాసి'... వంటి తెలుగు చిత్రాలతో పాటు తమిళంలోనూ నటించా. సరిగ్గా ఆ సమయంలోనే డిస్నీ ఛానెల్ వారు 'స్పిన్' చిత్రం కోసం ఆడిషన్ చేస్తున్నారని తెలిసి ఇక్కడి నుంచే ఒక టేప్ పంపించా. నాలుగు నెలల పాటు ఆడిషన్ జరిపి ఆశ్చర్యంగా నన్ను లీడ్ క్యారెక్టర్‌కు ఎంపికచేశారు. అలా మొత్తానికి తిరిగి యూఎస్ ఫ్లైటెక్కేశా. తెలుగు, ఇంగ్లీషు, హిందీ బాగా మాట్లాడుతా. మా అమ్మానాన్న తెలంగాణ వారే కాబట్టి ఇంట్లో తెలుగులోనే మాట్లాడుకుంటాం. నాకు తెలంగాణ యాస బాగా వచ్చు. ఖాళీ సమయం దొరికితే చాలు వంటింట్లోకి దూరి వంటలు చేస్తుంటా. నేను చేసే కేక్స్ ఎవరైనా సరే లొట్టలేసుకుంటూ తినాల్సిందే. అందుకే ఎవరింటికి వెళ్లినా నేను చేసిన కేక్ వారికి ఇస్తుంటా. ఇక ఇష్టమైన ప్రదేశాల్లో హైదరాబాద్ ఒకటి. ముఖ్యంగా సుల్తాన్ బజార్‌లో దొరికే గాజులు భలే నచ్చుతాయి.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com